TIMES OF VARTHA (15-02-24)R_times of varha main (13-2).qxd 2/15/2024 6:04 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 15 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 222 | పేజీలు 08 | వెల : 6/-


## కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ నోటీసులు

### ఈ నెల 19న హాజరుకావాలని సమన్లు



హైదరాబాద్,ఫిబ్రవరి14 : లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ నోటీసు ఇచ్చింది. ఈ నెల 19న హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఐదుసార్లు ఈడీ నోటీసులు ఇచ్చింది. కానీ ఆయన ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. ఇలా దాదాపుగా ఐదుసార్లు విచారణకు డుమ్మా కొట్టారు. దీంతో ఈడీ అధికారులు కోర్టును ఆశ్రయించగా విచారణకు కేజ్రీవాల్ సహకరించాలని తెలిపింది. దీంతో లిక్కర్ పాలసీ కేసులో మరోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఇంతకుముందు 2023 నవంబర్ 2, డిసెంబర్ 21, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ కేజ్రీవాల్‌కు సమన్లు పంపింది. తాజాగా మరోసారి బుధవారం నోటీసులు ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికల ముందు ఈడీ నోటీసులు ఇవ్వడాన్ని ఆప్ తప్పుపడుతోంది. ఉద్దేశ పూర్వకంగానే ఈడీని బీజేపీ అడ్డంపెట్టుకుని వేధిస్తోందని ఆప్ ఆరోపిస్తోంది. తాజా నోటీసుపై కేజ్రీవాల్ ఎలా స్పందిస్తారో చూడాలి. ఆరోసారి కూడా విచారణకు కేజ్రీవాల్ డుమ్మా కొడతారా? లేదంటే హాజరవుతారా? అన్నది వేచి తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే లిక్కర్ పాలసీ కేసులో మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా జైల్లో ఉన్నారు. కొన్ని నెలల నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. పలుమార్లు ఆయనకు కోర్టు బెయిల్ నిరాకరించింది. అయితే ఇటీవల వివాహ కార్యక్రమం నిమిత్తం మాత్రం తాత్కాలిక బెయిల్‌ను సిసోడియాకు మంజూరు చేసింది. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కూడా జైల్లో ఉన్నారు. మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ప్రస్తుతం ఆయన జైల్లో ఉన్నారు.

## రుణమాఫీ ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?

- కాళేశ్వరం విషయంలో గోరంతను కొండంత చేయొద్దు
- ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- కోరంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ఏడాదికి రూ.1.36 లక్షల కోట్లు అవసరమని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌పై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. భారాస పదేళ్ల పాలనలో ఆర్థిక అభివృద్ధి జరిగిందంటూ గణాంకాలను చదివి వినిపించారు. 'కేసీఆర్ పాలనతో తెలంగాణలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరిట 13 హామీలు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, యువత, రైతు, మహిళా డిక్లరేషన్లు ప్రకటించారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు లెక్కిస్తే 420 ఉన్నాయి. ఆరు గ్యారంటీల అమలకు ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ సరిపోదు. రుణమాఫీ సహా ప్రకటించిన డిక్లరేషన్లకు అయ్యే వ్యయం దీనికి అదనం. డిసెంబర్ 9న రైతు రుణాలను మాఫీ చేస్తామన్నారు.. అదే మేం అడుగుతున్నాం. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. 119 నియోజకవర్గాల్లో 4.16లక్షల ఇళ్లకు రూ.24వేల కోట్లు అవసరం. బడ్జెట్‌లో కేవలం రూ.7వేల కోట్లే కేటాయించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామన్నారు. ఇంటిలో ఒక్కరికే ఇచ్చినా రూ.20వేల కోట్లు కావాలి. ఈ విషయాన్ని ప్రస్తావించలేదు. రైతు రుణమాఫీ ఏవిధంగా.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంతను కొండంత చేయొద్దని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే

మిగతా 7లో..

## ఢిల్లీ శివార్లలో టెన్షన్

### రైతులపై మరోసారి టియర్ గ్యాస్ ప్రయోగం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : దేశ రాజధాని ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో రైతులు నిరసనలు దిగారు. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ నిరసన కార్యక్రమానికి మంగళవారం అర్ధరాత్రి తాత్కాలిక విరామం ప్రకటించారు. మంగళవారం ఢిల్లీ సరిహద్దు ప్రాంతానికి రైతులు చేరుకున్నారు. రాత్రంతా రహదారులపైనే ఉన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు తగ్గేదిలేదంటున్నారు. బుధవారం రాజధానిలోకి ఎంటర్ అవుతామని రైతు నేతలు స్పష్టంచేశారు. ఇప్పటికే ఆందోళనలు చేస్తున్న వారికి మద్దతుగా భారీగా రైతులు వస్తారని వార్తల నేపథ్యంలో పోలీసులు బందోబస్తును మరింత పటిష్టం చేశారు. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శంభు సరిహద్దు గ్రామాల వైపు హెవీ వెహికల్స్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. రోడ్డుపై కందకాలు తవ్వి వాహనాలను నిలువరిస్తున్నారు. మరోవైపు ఢిల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. హస్తినలో ఆంక్షలతో సాధారణ జనం ఇబ్బందులు పడుతు న్నారు. వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రైతుల ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని కేంద్రమంత్రి అనురాగ్

మిగతా 7లో..

## మరో పదేళ్లు నేనే సీఎం

- ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే
- అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకు?
- నిరుద్యోగులు ఆందోళన పడొద్దు
- సమస్యను పరిష్కరిస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేత



హైదరాబాద్,ఫిబ్రవరి14 : పదేళ్లు అధికారంలో ఉంటా.. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే.. కేసీఆర్ అధికారంలోకి మళ్లీ వస్తాం అంటున్నారు.. నేను ఇక్కడే ఉంటా.. ఎలా వస్తారో చూస్తా.. అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం 15,750 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేశారు. ప్రక్రియ పూర్తైన అభ్యర్థుల నియామకాలకు హైకోర్టు ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సీఎంగా మరో పదేళ్లు ఉంటానంటూ పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని.. అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకంటూ వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ కి ధైర్యం లేదని.. కానీ నల్గొండ పోయి మాట్లాడుతున్నారంటూ కౌంటర్ ఇచ్చారు.. పాలిచ్చే బర్రెని కాదని దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ అంటున్నారు.. నిన్న అసెంబ్లీలో అటెండర్ రేసు గుర్రం వచ్చిందని చెప్పాడంటూ కౌంటర్ ఇచ్చారు. చచ్చిన పామును చంపే అలవాటు తమకు లేదన్నారు. 10 ఏళ్ల క్రిందట కేసీఆర్ పెట్టిన సంతకాలు ఇప్పుడు గుదిబండగా మారాయని.. అడ్డా మీద కొట్లడటం కాదు చట్ట సభలోకి రావాలంటూ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్స్ కు రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో గంజాయిని మాట వినిపించకుడదని.. గంజాయిపై ఉక్కుపాదం మోపాలంటూ పిలుపునిచ్చారు. డిసెంబర్ 7న ఇదే వేదికలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధి సమక్షంలో ప్రమాణం చేసినపుడు ఎంత ఆనందం కలిగిందో.. నియామక పత్రాలు అందిస్తుంటే.. అంతకంటే ఎక్కువ ఆనందంగా ఉందంటూ వ్యాఖ్యానించారు. తమకు కుటుంబం అంటే తెలంగాణ ప్రజలని.. పరీక్షలు రాసి ఎదురుచూసి నిరాశకు గురైన వారికి అండగా ఉండాలని కాంగ్రెస్ భావించిందన్నారు. 2014 లో రాష్ట్రం వచ్చాక నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు వస్తాయని భావించారని.. అలా రాలేదనన్నారు. గత ప్రభుత్వం వారి కుటుంబం గురించే ఆలోచించిందని.. న్యాయస్థానాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించే అవగాహన గత ప్రభుత్వ పెద్దలకు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అందరి సమస్యలపై దృష్టి పెట్టామని.. అందరికీ తాను అండగా ఉంటానని.. ఎలాంటి సమస్యారానియ్యనంటూ పేర్కొన్నారు. స్టాఫ్ నర్స్, సింగరేణి ఉద్యోగులకు నియామక పత్రాలు ఇచ్చాం.. నేడు కానిస్టేబుల్ నియామకాల పత్రాలు ఇస్తున్నాం.. నిరుద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## చేతకాకుంటే రాజీనామా చేయ్

- సీఎంగా ప్రమాణం చేసి చూపిస్తా
- ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టండి
- తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా చూడండి
- కాళేశ్వరం కింద నీళ్లు పారింది
- 98వేలు కాదు.. 20లక్షల ఎకరాలకు నీరందింది
- పనిచేయకుండానే ప్రాణహిత 38వేల కోట్లకు ఎలా పెరిగింది?
- ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం రాజకీయం
- కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోంది



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నీళ్లు ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదు. వాళ్లకు చేతకాకపోతే రేవంత్‌ను రాజీనామా చేయమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తానని హరీశ్‌రావు చెప్పారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే.. మా హయాంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండినయ్.. మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తేనో పండుతాయా..? మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట ఎందుకు పండింది. మా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది కనుక దాని మీద బురద జల్లాలి. ఏదో ఒక రకంగా మాకు చెడ్డ పేరు తెచ్చి, ప్రజల్లో అనుమానాలు కలిగించే విధంగా దుష్ప్రచారానికి వాళ్లు పాల్పడుతున్నారు. కానీ నిజం నిలకడ మీద తెలుస్తది. మేం రిజర్వాయర్లు నింపి పెట్టినం కనుక యాసంగికి నీళ్లు పోతున్నాయి ఇబ్బంది లేదు. వచ్చే యాసంగికి నీళ్లు రాలేదు అనుకో. కేసీఆర్ ఉన్నంగ నీళ్లు వచ్చినయ్.. ఇప్పుడు ఎందుకు వస్తలేవు అని ప్రజలు ఆలోచించరా..? అని హరీశ్‌రావు అడిగారు. ఇప్పటికీ నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. అదే విషయాన్ని ఇంజినీర్లు కూడా చెబుతున్నారు. వాళ్లకు చేతకాకపోతే మాకు ప్రభుత్వాన్ని అప్పజెప్పమనండి. మేం చేసి చూపిస్తాం. రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమను. నేను ఎక్కి చేపిస్తా. రేవంత్‌ను దిగమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తా. నాకు మద్దతు ఇస్తా అంటే ఐయామ్ రెడీ టు టేక్ ఇట్. ఆయనకు చేతకాదు.. హరీశ్‌రావు నీవు చేయ్ అంటే చేసి చూపిస్తా. రైతులకు నష్టం కలగకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టమని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎవరు ఎన్నేండ్లు ముఖ్యమంత్రి ఉండాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని చెబుతున్నాం. మీరు బాగా చేస్తే ఆదరిస్తారు.. లేదంటే బండకేసి కొడుతారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి కేసీఆర్‌ను కాల్చేయాలి, ఉరితీయాలని మాట్లాడిండు. ఆయన అలా మాట్లాడొచ్చా..? అని హరీశ్‌రావు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాస్ట్ పెరిగిందని, దానికేదో మేం కారణమన్నట్లు కాంగ్రెస్ బురదజల్లడం సరికాదని మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ విషయంపై వివరణ ఇద్దామంటే మాకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదు.. గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. సభలో అవకాశం ఇవ్వక పోతే మీడియా పాయింట్‌కు వెళ్దామంటే అడ్డుకున్నారు. మీడియా సమావేశం ద్వారా రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది అని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టు అంచనాలు పెరిగాయని అంటు న్నారు కాంగ్రెస్ నేతలు. 2007లో ప్రాణహిత - చేవెళ్లకు జీవో ఇచ్చారు. 17 వేల కోట్లతో ఈ ప్రాజెక్టు పనులు చేస్తామని జీవోలో పేర్కొన్నారు. 2008లో దాన్ని రూ. 38 వేల 500 కోట్లకు తెచ్చారు. ఏ పనులు చేయకుండానే అంచనాలు ఎందుకు పెరిగాయి. మళ్ల ఒక్క సంవత్సరం లోగా సీడబ్ల్యూసీకి రూ. 40 వేల కోట్లతో డీపీఆర్ పంపించింది ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం..ఇది నిజం కాదా..? ఈ రోజుకు ఆ రోజుకు ఎంత మార్పు వచ్చింది. నాడు 14 టీఎంసీల రిజర్వాయర్లు ఉంటే.. ఇవాళ 141 టీఎంసీల రిజర్వాయర్ల సామర్థ్యంతో కాళేశ్వరం కట్టాం. మరి ఈ రిజర్వాయర్లు కట్టాలంటే రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. భూసేకరణ చేయాలి. మూడు బ్యారేజీలు, పంపు హౌస్‌లు కట్టాల్సి ఉంటుంది. మరి ప్రాజెక్టు కాస్ట్ పెరగదా..?

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
15-02-2024
2

## భద్రత మనందరి బాధ్యత



### పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జే.ఝాన్సీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని చిన్న గుడూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జే.ఝాన్సీ అన్నారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రయాణం సురక్షితంగా సాగుతుందన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చునన్నారు. మద్యం, గుట్కా, నిషేధిత ఉత్ప్రేరకాల అక్రమ రవాణా చేయటం నేరమన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని అన్నారు.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గూడ్స్ వాహనాలలో కూలీలను ఎక్కించరాదని కూలీల లోడ్ తో వెళ్ళే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని అలాంటప్పుడు ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉంటాయని అందుకే టాటా ఏ.సీ.ఈ, మరియూ ట్రాక్టర్ లలో మనుషులను రవాణా చేయకూడదని సూచించారు.అలాగే యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని మద్యానికి బానిసలైతే కుటుంబాలు నాశనమవు తాయని వివరించారు. కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని పగలు, ప్రతీకారా లకు స్వస్తి పలకాలన్నారు. మద్యం, వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో మంగ్యా నాయక్,రాము,నరేష్, ఘఫుర్, సిబ్బంది పాల్గొన్నారు

# భయం, ఒత్తిడి వీడితే అనూహ్య విజయాలు

**మానసిక ప్రశాంతత నిర్ధేశిత లక్ష్యాలు, శిఖరాలను చేరుస్తుంది**

**క్రమశిక్షణ, కఠోర శ్రమతో మంచి ఫలితాలు పొందే అవకాశం**

**సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి సూచన**

**ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్ చేత విద్యార్థులకు అవగాహన సదస్సు**



టైమ్స్ అఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎలాంటి దిగులు,భయమనేది లేకుండా, ఒత్తిడిని వీడి పరీక్షలు రాస్తే విద్యార్థులు అనూహ్య ఫలితాలు సాధిస్తారని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎం లలిత కుమారి సూచించారు.మానసిక ప్రశాంతతతో కూడిన నిబ్బరం నిర్ధేశిత లక్ష్యాలు,శిఖరాల వైపు సులువుగా చేరుస్తుందని ఆమె స్పష్టం చేశారు.మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని గురుకుల కళాశాలలో బుధవారం ప్రిన్సి పాల్ లలిత కుమారి ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే, పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రేరణాత్మక-అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పరీక్షలు రాసే సమయంలో పిల్లలకు ఈ మోటివేషన్ తరగతులు ఎంతో మానసిక స్థైర్యాన్ని కలిగిస్తాయని వెల్లడించారు.ఇలాంటి అవగాహన,ప్రేరణ తరగతుల వల్ల ఎంతో మేలు చేకూరు తుందని తెలిపారు. అదే విధంగా విద్యార్థుల క్రమశిక్షణ కఠోర, శ్రమ ద్వారా మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు అమూల్యమైన సమయాన్ని వెచ్చించి వచ్చిన సైకాలజిస్ట్ ప్రకాష్ ను ప్రిన్సిపాల్ లలిత కుమారి ప్రత్యేకంగా అభి నందించారు.ఫలానా వారి తల్లిదండ్రులు అని పించుకోవాలి ఈ సదస్సులో ప్రముఖ సైకాలజిస్ట్ బాణావత్ ప్రకాష్ విద్యార్థి నులతో మాట్లాడుతూ, 'ఫలానా వారి పిల్లలని కాకుండా, ఫలానా వారి తల్లి దండ్రులని'తమ గురించి తల్లిదండ్రులు, సమాజం చెప్పు కునేలా, మెచ్చుకునేలా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి తెలి పారు. ప్రణాళిక ప్రకారం,సమయాన్ని వృథా చేయకుండా, ఎలా చదవాలో తగిన మెలకువలను సూచించారు. పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకోవాలని, క్రమశిక్షణ వల్ల జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చని విద్యార్థినులకు తెలిపారు.ఉదయమే నిద్ర లేవడం,టైం మేనేజ్మెంట్,తేలికపాటి ఆహారం తీసుకోవడం,మెడిటేషన్,యోగ అలవాటు చేసుకోవడం, పరీక్ష హాలుకు అరగంట ముందే చేరుకోవడం వంటివి విద్యార్థినుల ఉత్తమ లక్షణాలుగా వివరించారు.దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన ఈ మోటివేషన్ కార్యక్రమం ఆసాంతం విద్యార్థినులు అందరూ చాలా ఆసక్తిగా ఆలకించారు. ప్రతి అంశాన్ని అవపోసన పట్టారు. ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పొందారు. ఈ అవగాహన, ప్రేరణ సదస్సులో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జీ.మౌనిక, సీనియర్ జేఎల్ ఎస్ రమాదేవి, పదవ తరగతి, ఇంటర్ బోధించే ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ పథకానికి ఆన్లైన్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జగన్నాథపురం గ్రామంలోని ప్రజా పాలన ఆరు గ్యారెంటీ పథకం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఆన్లైన్ కార్యక్రమాన్ని జగన్నాథపురం గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వహించారు.ఉచిత విద్యుత్ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్లైన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ గృహ జ్యోతి పథకం పెట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రజలు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జగన్నాథపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సోదరుడు అంతిమ యాత్రలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



టైమ్స్ ఆఫ్ వార్త వైరా

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు అంతిమ యాత్ర కు హాజరైన వారి కుటుంబ సభ్యులు గ్రామస్థులు మరియు ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాజీ ఎంపీ రాజయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పలువురు నాయకులు, అధికారులు.

## ఐఎన్టియుసి హెచ్ వన్ యూనియన్ ఆధ్వర్యంలో చెక్కు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త తిరుమలాయపాలెం.

సోలిపురం గ్రామ ఆశా కార్యకర్త విజయలక్ష్మి సంతాప సభ కార్యక్రమానికి ఐఎన్టియుసి హెచ్ వన్ యూనియన్ తరపున హాజరు కావడం జరిగింది విజయలక్ష్మి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు .ఐ ఎన్ టి యు సి హెచ్ వన్ యూనియన్ తరపున జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది చందాల ద్వారా జమా చేసిన 15000 రూపాయల మొత్తాన్ని చెక్కు రూపంలో కుటుంబ సభ్యురాలు అయిన కూతురు చండీప్రియ మరియు వారి కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది.వారి కుటుంబానికి ఎల్లవేళలా ఐ ఎన్ టి యు సి హెచ్ వన్ యూనియన్అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి ఆశ కార్యకర్త యొక్క సమస్యలపై ప్రభుత్వానికి తెలియపరచి పరిష్కరించడంలో ముందుంటుందని ప్రెసిడెంట్ వి కృష్ణారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వసుంధర,యూనియన్ సెక్రటరీ డి ధనలక్ష్మి , వైస్ ప్రెసిడెంట్ శివ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ట్రెజరర్ సందీప్ ఈసీ మెంబర్ రామకృష్ణ , మాధవి ,ఏఎన్ఎం ఆదిలక్ష్మి,మేరీ ఉమా ఆశా కార్యకర్త నాగలక్ష్మి,జ్యోతి,సూపర్వైజర్ ఉపేందర్,దేవయ్య సుధాకర్,సిబ్బంది పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత బందును జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత బందును జయప్రదం చేయాలని కార్మిక కర్షక సోదరి సోదరు లు ఈనెల 16న జరిగే భారత్ బందును అన్ని రాజకీయ పార్టీలుపాల్గొని జయప్రదం చేయాలని ఈ బందు కి వ్యాపారస్తులు టిఫిన్ సెంటర్లు ప్రైవేటు విద్యాసంస్థలు ఈ భారత్ బందుకు సహకరించాలని నాగులవంచ సిపిఎం పార్టీ గ్రామ శాఖ కోరింది. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగును. కావున సిపిఎం పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు రైతు సోదరులు అందరూ ఈ బందులో పాల్గొనాలని కోరినారు.

## చింతకాని ఎస్సైగా ఎస్.కె నాగుల్ మీరా బాధ్యతలు స్వీకరణ

**మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి.**




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బుధవారం చింతకాని ఇన్స్పెక్టర్ గా ఎస్.కె నాగుల్ మీరా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించేది లేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా అభినందనల వెల్లువ చింతకాని ఎస్ఐగా విధుల్లో చేరిన ఎస్.కె నాగుల్ మీరా మండలంలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన మండల గ్రామస్థాయి నాయకులు పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఆర్ పి ఎఫ్ జవాన్లకు అశ్రుమ నివాళులు .



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

అయోధ్య నుండి తిరుగు ప్రయాణంలో నాగపూర్ జక్షన్ లో ఫిబ్రవరి 14 న బ్లాక్ డే సందర్భంగా40 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లకు అశ్రుమ నివాళులు అర్పించడం జరిగింది.బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ మాట్లాడుతూ పుల్వామా ఘటన లో వీర మరణం పొందిన వీరులారా మీ చరిత్ర ని రక్తపు అక్షరాలతో భారతావని పై లిఖించారు .అవును శత్రు రక్త సిరా ధారలతో లిఖించారు .మా తొడబుట్టిన వారు మా చుట్టాలు సంబంధించిన వారు కాకపోయినా మా కోసం మన దేశం కోసం మీ కుటుంబ సభ్యులు దూరంగా ఉండి మన దేశ ప్రజలను మన దేశ భూభాగాన్ని కాపాడి వీర మరణం పొందిన మీరు భరతమాత ముద్దు బిడ్డ కి బిగబట్టిన వెచ్చని ఊపిరి సాక్షి గా అశ్రు నయనాలతో మిమల్ని స్మరించుకుంటున్నాము .ఈ కార్యక్రమంలో చింతకాని యువ మోర్చా మండల అధ్యక్షుడు కొండ గోపి, విజయ్, అంజిబాబు ,గోపి ,మున్నా, రామారావు ,వేణు, లెనిన్, వినోదు ,రవి , సూర్యం ,రాము, శ్రీకాంత్, శ్రీశైలం, అనగాని రామారావు ,సుభద్ర ,రాజ్యం, వెంకటరమణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

బుధవారం లింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప పాప రెడ్డి నగర్ కూరగాయల మార్కెట్లో పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ బ్యాగులను నిర్మూలించి జ్యూట్ బ్యాగులు వాడుక లోకి తీసుకు రావాలని సదుద్దేశంతో చేవెళ్ల పార్లమెంటు మాజీ శాసనసభ్యులు కొండ ఈశ్వర్ రెడ్డి సూచన మేరకు ఆడ పడుచుల కు, వీధి వ్యాపారులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది, దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలన్న , ప్రపంచం లో అత్యున్నత స్థానంలో ఉండాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీనీ గెలిపించాలని రవికుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రమేష్, నరసింహ, శ్రీనివాస్, నర్సింగ్ యాదవ్, సుశీల, జ్యోతి ,మీనా, కోటి, మొదలగు వారు పాల్గొన్నారు.



# అక్రమఫీజులతో వేధిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

**హనుమకొండ డీఈఓ డా.అబ్దుల్ హైకి వినతిపత్రం**

**ఆర్టీఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంటి ముదిరాజ్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా విద్యార్థుల సమస్యలపైన జిల్లా డీఈఓ డా.అబ్దుల్ హైకి వినతి పత్రం అందించారు. ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ... ఇయర్ ఎండింగ్ పరీక్షల టైంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ప్రవేట్ స్కూల్ యజమాన్యం రక్తం తాగుతున్నారని, ఫీజులు కట్టలేదని విద్యార్థులను ఎండలో నిలబెడుతున్నారు. ప్రవేట్ స్కూల్ యజమాన్యం సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం విద్యను వ్యాపారం చేయొద్దన్న పద్ధతిని ప్రవేట్ విద్యాసంస్థలు కోర్టు ఉత్తర్వులను పెడచెవ్విన పెట్టి, ట్యూషన్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, డొనేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, అని వివిధ రకాల అధిక అక్రమ ఫీజులతో విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్టుకు క్వాలిపై కానీ టీచర్లతో టీచింగ్ నిర్వహిస్తున్నారన్నారు. వ్యాలిడిటీ అయిపోయిన స్కూల్ బస్సులు నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యం వసూలు చేస్తున్న అక్రమ పీజుల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, పీజులు చెల్లిస్తూ, అవి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం, నాయ కులు స్పందిస్తలేరన్నారు. 2005లో హైకోర్టు ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తే, ఆ జీవోను అమల్లోకి తెస్తలేరని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ స్కూల్ లపై ఒక కమిటీ వేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి. అధిక ఫీజులపై ఒక ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి. విద్యార్థుల అన్ని సమస్య లు పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ వారం రోజుల్లో స్కూల్ లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, కుమార్ ముదిరాజ్, భోగం సంధ్య, ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-02-24)R_times of varha main (13-2).qxd 2/15/2024 6:04 AM Page 3



# శంకర్‌పల్లి మండల జన్వాడలో తీవ్ర ఉద్రిక్తత

## ప్రార్థన మందిరం ముందు రోడ్డు విషయంలో తలెత్తిన గొడవ

టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:




శంకర్‌పల్లి మండల పరిధి జన్వాడ గ్రామంలో రోడ్డు వేస్తుండగా తలెత్తిన గొడవ చిలికి చిలికి గాలి వానలా మారింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకొగా పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు బుధవారం పెద్ద ఎత్తున మొహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. జన్వాడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో మంగళవారం సాయంత్రం రోడ్డు వేస్తుండగా వివాదం తలెత్తింది. ఒక వర్గానికి చెందిన ప్రార్థన మందిరం ముందు నుండి సిసి రోడ్డు పనులు జరుగుచుండగా కొద్దిగా స్థలం వదిలిపెట్టి రోడ్డు వెయ్యాలని వారు కోరగా, మరో వర్గం వారు స్థలం వదిలిపెట్టకుండా రోడ్డు వేస్తామని తెలపడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. మాట మాట పెరిగి గొడవకు దారితీసింది. చర్చి వద్ద పెద్ద రణరంగమే జరిగి ఒకరిపై, ఒకరు దాడి చేసుకున్నారు. రాళ్లు విసురుకోవడం, మూక దాడులు చేసుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. హనుమంతు గాళ్ళ రాజక ుమార్, తొంట బిక్షపతి, న్యాలట కృష్ణ, కొల్లూరు బాలయ్య, అంతిగళ్ళ స్వామి, మద్దూరి ప్రభుదాస్, కొల్లూరి లావణ్య, అప్పగల్ల ప్రమీల, తొంట శ్రీజలకు గాయాలయ్యాయి. మరో వర్గం వారికి సైతం గాయాలైనట్లు గా సమాచారం. అయితే గొడవ సమాచారం అందుకున్న మోకిల పోలీసులు గ్రామానికి వెళ్లగా, గొడవ సద్దుమనగకపోవడంతో అదనపు బలగాలను రప్పించారు. రాజేంద్రనగర్ ఇన్చార్జి డిసిపి సాధన రష్మీ పెరుమాళ్, నార్సింగి ఏసిపి లక్ష్మీనా రాయణ, మోకిల, శంకర్‌పల్లి, నార్సింగి సిఐలు వీరబాబు, వినాయక్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి లు గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. గొడవకు గల కారణాలను తెలుసుకొని ఇరు వర్గాలను సముదాయించారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఆవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు 144 సెక్షన్ విధించారు. డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టారు. గ్రామంలోకి కొత్తవారిని ఎవరిని అనుమతించలేదు. ఇరు వర్గాలను సముదాయించి శాంతి కమిటీ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. చర్చి వద్ద రోడ్డు విషయంలో తలెత్తిన గొడవ గురించి తెలుసుకున్న పలువురు జన్వాడ గ్రామాన్ని సందర్శించారు. జరిగిన విషయాన్ని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భీమ్ భరత్ గ్రామాన్ని సందర్శించి జరిగిన విషయాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇరు వర్గాల వారు శాంతియుత వాతావరణం లో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామంలో నిత్యం అన్నదమ్ముల కలిసిమెలిసి తిరిగేవారు మనస్పర్థలకు అవకాశం లేకుండా మసులుకోవాలని అన్నారు. బిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన చేస్తున్న వారికి మద్దతు పలికారు. న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున ఒక వర్గం నేతలు శంకర్ పల్లి, మెహిదీపట్నం రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. దాంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం బాన్సువాడ పాఠశాల నందు శారదా మాత సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా 71 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారుముఖ్య వక్తగా గుడిమెట్ మహాదేవ స్వామి జి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి తనప్రవచనాన్నిఅందించారు.నేటి సమాజంలో మంచి పౌరులను తీర్చిదిద్దాలంటే బాల్యం నుండే మంచి సంస్కరణలు ఇవ్వాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు నాగుల గ్రామ వెంకన్న గుప్తా , కార్యదర్శి సిర్నదత్తన్న గుప్త, కోశాధికారి గుడాల నగేష్, సమితి అధ్యక్షులు పాలేటి వెంకట్రావు, సమితి కార్యదర్శి బొప్పెడు భూమి రెడ్డి , ఆర్ఎస్ఎస్ ప్రతినిధబెజూగంసత్యనారాయణ గుప్తా, పూర్వ విద్యార్థులు, పోషకులు, విద్యార్థిని, విద్యార్థులు, మాతాజీలు, ఆచార్యులు ,పాల్గొనడం జరిగినది.

## బాన్సువాడ లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్






టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ఫిబ్రవరి 14 వ తేదీన బాన్సువాడ లో,కామారెడ్డి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ అర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ ద్వారా పరిష్కారం పొందవచ్చు అన్నారు.బ్యాంకులో అందించే సేవింగ్ పథకాలను, రుణ పథకాలను, బీమా పథకాలను, సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు ఆర్థిక అక్షరాష్ట కేంద్రాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కెనరా బ్యాంకు ఇదివరకే జిల్లాలో 3 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్పాన్సర్ చేసిందని ప్రస్తుతం మరో మూడు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్పాన్సర్ చేశామన్నారు.రిజర్వు బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి, బాన్సువాడ కెనర బ్యాంక్ మేనేజర్ కే. రవి కుమార్ , శివ కుమార్ , యూనియన్ బ్యాంక్ మేనేజర్ భువనేశ్వర్ , చంద్రకాంత్ , ఎస్బిఐ బ్యాంకు మేనేజర్స్, రాజు, శ్రీకాంత్ ,డిస్టక్ కో ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ జయశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనగా ఆర్థిక అక్షరాస్య కేంద్ర ప్రారం భోత్సవానికి విచ్చేసి నటువంటి అందరికీ సొసైటీ ఫర్సోషల్ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్వి. ఆంజనేయులు ప్రాజెక్ట్ మేనేజర్ వి. అశోక్ కుమార్ లు ధన్యవాదాలు తెలియజేశారు.

## తపస్ ఆధ్వర్యంలో మండలంలోని గజిటెడ్ హెడ్మాస్టర్లు మరియు ప్రధానోపాధ్యాయులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్తబి బిబిచ్కుంద.

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల ఎస్సీవాడ నందు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల నందు సరస్వతి మాతకు పంచామృతాభిషేకం, పూజా కార్యక్రమం నిర్వహించారు బిచ్కుంద మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గెజిటెడ్ హెడ్మాస్టర్ లని బిచ్చుకుందాం మండల తపస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ పర్వదినం సందర్భంగా పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షరా భ్యాసం కార్య క్రమాన్ని నిర్వహించారు.సరస్వతి మాత అనుగ్రహంతో అందరికీ మంచి విద్యాబుద్ధులు కలగాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగింది. ఇందుకు విద్యార్థులకు,ఆ చదువలతల్లి సరస్వతి మాతకు వారధులుగా ఉన్న ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయులను సన్మానించదలచి బిచ్కుంద బాలుర ఉన్నత పాఠశాల కిషోర్ సార్,బాలికల ఉ న్నత పాఠశాల శారద మేడం, పుల్కల్ ఉన్నత పాఠశాల ఆనంద్ కుమార్ సార్, హస్గుల్ ఉన్నత పాఠశాల దాశరథి సార్, హస్గుల్ ఉన్నత పాఠశాల రమేష్ సార్,వాజిద్ నగర్ ఉన్నత పాఠశాల సునీత మేడం, పత్లాపూర్ ఉన్నత పాఠశాల మల్లికార్జున్ సార్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను తపస్ సంఘం తరఫున సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మాన కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్,మండల బాధ్యులు మర్శెట్టీ సంజయ్, ముత్యాల సందీప్, కిష్టయ్య, కాలనీ వాసులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా పీఠ పూజ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో బుధవారం సందర్భంగా పీఠపూజ చేయడం జరిగింది. వసంతి పంచమి పురస్కరించుకొని అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేకంగా స్మరించుకోవడం జరిగింది. వసంత పంచమి పురస్కరించుకొని అయ్యప్ప భక్తులకు, అమ్మవారి భక్తులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాం. మీకు మీ కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని జ్ఞానాన్ని ప్రసాదించి మోక్షానికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను.. ఈ పీట పూజ మహోత్సవంలో రాజేశ్వర్ గౌడ్ గురుస్వామి, రవి స్వామి, దుర్గా స్వామి, శ్రీరామ్ శ్రీనివాస్ స్వామి, డాక్టర్ అమృత్ చారి స్వామి, ప్రభాకర్ స్వామి, శేఖర్ గౌడ్ స్వామి, సాయి స్వామి, రాజిరెడ్డి స్వామి, మెడికల్ రమేష్ స్వామి, నిర్గుణాచారి స్వామి, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

### వేల సంఖ్యలో హాజరై దర్శించుకున్న భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు జన్మదినం సందర్భంగా పురస్కరించుకొని వసంత పంచ మహోత్సవాన్ని చేపడతారు.ఈ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలమాలలతో,అందంగా అలంకరించారు. ఆలయ ధర్మకర్త పోచారం రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం మహా అన్నదానం ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. కొన్ని వేల సంఖ్యలో మాతాస్వాములు, భక్తులు, హాజరై అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీ శారదా దేవి ఉపశకులు మంగళగిరి చేర్యాల నరసింహమూర్తి గురుస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేపట్టారు. భక్తులతో శ్రీశ్రీశ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణం కిటికీలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ధూప, దీప, నైవేద్యాలు,సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి జలాభిషేకం, పంచా మృతాభిషేకం నిర్వహించారు.సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం చేపట్టారు. సాయంత్రం అమ్మవారికి ఘనంగా పల్లకి సేవ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ప్రధాన అర్చకులు కాశీ సంతోష్ శర్మ తోపాటు సరస్వతి దీక్ష మాలాధారణ గురుస్వామి డాక్టర్ తుకారం,మాత స్వాములు,భక్తులు, పాల్గొన్నారు.

## నూతన పట్టణ సీఐ ను మర్యాద పూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సింలు , నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని పోలీస్ కార్యాలయంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మెన్ నెర్రె నర్సింలు ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన పట్టణ సీఐ కృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి, బోర్లం మాజీ ఉప సర్పంచ్. మంద శ్రీనివాస్, సీనియర్ నాయకులు.పట్లోళ్ల పర్వా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు. సయ్యద్ జలీల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మరియు బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి. మన్నే చిన్న సాయిలు, మాజీ వార్డు సభ్యులు. మన్నే నాగభూషణం,బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి. డాక్టర్ సాయిలు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు. జోగోళ్ల మోహన్, తదితరులు, పాల్గొన్నారు.


## గ్రామ అభివృద్ధికి పెద్దపీట



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ గాల్ రెడ్డి చెప్పారు. మండలంలోని కాచాపూర్ గ్రామంలో 20 లక్షలు వ్యయ వ్యాయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీస వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నర్సింగరావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని ఈసన్నపల్లి బారాస సీనియర్ నాయకులు ఇరుపాక శ్రీనివాస్ రెడ్డి తల్లి మృతి చెందడం తో వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కోడూరు సాయ గౌడ్, సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గుడిసె యాదగిరి నర్సా గౌడ్, అంజిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పట్టణ సీఐ కృష్ణను సత్కరించిన డిపో మేనేజర్ సరితా దేవి



టైమ్స్ ఆప్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ ఆర్టీసీ డిపోలో భద్రత వారోత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం డిపోకు విచ్చేసిన బాన్సువాడ పట్టణ సీఐ కృష్ణను బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ సరితా దేవి శాలువాతో సత్కరించి , అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది బన్సీలాల్, ఆగయ్య, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-02-24)R_times of varha main (13-2).qxd 2/15/2024 6:05 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
15-02-2024



## సీఐని సన్మానించిన ఎంపీటీసీ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయ గౌడ్ సీఐ సంపత్ ను సన్మానించారు. ఇటీవల సిఐగా ఆయన పదవి బాధ్యతలు తీసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సభ్యుడు కోడూరిసాయ గౌడ్ ,తన కార్యాలయానికి వచ్చి ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. శాంతి భద్రాత ల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ శ్రీనివాసరెడ్డి. కమ్మరి రాజు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంకిత్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) అంకిత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా కొనసాగిన చిత్రామిశ్రా ను ఏటూరు నాగారం ఐటీడీఏ పీ.ఓ గా బదిలీ చేస్తూ, ఆమె స్థానంలో అక్కడ పనిచేసిన 2019 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారి అంకిత్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ప్రభుత్వం పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వరుసగా బుధవారం సైతం సందర్శించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ మేరకు కలెక్టర్ ఈవీఎం గోడౌన్ ను సందర్శించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్ల పనితీరు పరిశీలన కోసం ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని, ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారులకు ఎంప్లాయిస్ జేఏసీ సత్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా అడిషనల్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్, అంకిత్, నూతనంగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సాయ గౌడ్ ను నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో వారి ఛాంబర్ లో ఎంప్లాయిస్ జేఏసీ తరపున మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించి, సాదరంగా ఆహ్వానించారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, కో చైర్మన్ అమృత్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీజీవో జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ వసుమతి దేవి, మంజుల, దినేష్ బాబు, ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నిజామాబాద్‌కు వస్తున్న మహేష్ కుమార్ గౌడ్

# మహమ్మద్ అలీ షబ్బీర్‌కు ఘన స్వాగత ర్యాలీ

### నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎమ్మెల్సీగా మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులుగా మహమ్మద్ అలీ షబ్బీర్ నియమితులైన తర్వాత మొదటిసారి నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా ఈ నెల 16న వారికి ఘన స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు నిజామాబాద్ కాంగ్రెస్ కమిటీ నగర అధ్యక్షుడు కేశ వేణు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే స్వాగత ర్యాలీ, అభినందన సభ విషయంపై కాంగ్రెస్ భవన్ లో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు, పిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి ఉపాధ్యక్షుడు తాహిర్బిన్ హమ్దాన్ మాట్లాడుతూ పార్టీ కోసం ప్రజల కోసం ఎల్లప్పుడూ కష్టపడుతున్న మహేష్ కుమార్ గౌడ్, మహమ్మద్ అలీ షబ్బీర్ కు పార్టీ అధిష్టానం మర్చిపోకుండా వారికి ముఖ్యమైన పదవులు ఇవ్వడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. దీనికి సహకరించిన జాతీయ కాంగ్రెస్ నాయకులకు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు ఇద్దరూ బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా వారికి ఘన స్వాగత ర్యాలీ, అభినందన సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, ఆయనతోపాటు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎల్లప్పుడూ ప్రజల కోసమే పని చేస్తుందని, గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ చేసిన పాపాలను, అప్పులను రేవంత్ రెడ్డి అంతఃకరణ శుద్ధితో బయటపెడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గారంటీలను అమలు చేసే దిశగా పనిచేస్తుందని ఆయన అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులైన మహేష్ కుమార్ గౌడ్, మొహమ్మద్ అలీ షబ్బీర్ కు కీలకమైన పదవులు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున, అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా ఎమ్మెల్సీగా ఎన్నుకోబడిన తర్వాత మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులుగా నియమింపబడిన తర్వాత మహమ్మద్ అలీ షబ్బీర్ మొదటిసారి నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా బోర్గాం బ్రిడ్జి నుంచి వారికి ఘన స్వాగత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ర్యాలీ అనంతరం ప్రగతి నగర్ లోని మున్నూరు కాపు సంఘంలో అభినందన సభ నిర్వహించి వారిద్దరినీ ఘనంగా సన్మానించనున్నామని తెలిపారు. ఈ స్వాగత ర్యాలీ బోర్గం బ్రిడ్జి వద్ద 16వ తేదీన మధ్యాహ్నం ఒకటి గంటలకు ప్రారంభమై పులాంగ్ మీదుగా గోల్ హనుమాన్, ఆర్య సమాజ్, బడా బజార్, ఆజం రోడ్, నెహ్రూ పార్క్, బస్టాండ్, తిలక్ గార్డెన్, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా మీదుగా ప్రగతి నగర్ లోని మున్నూరు కాపు కళ్యాణ మండపం చేరుకుంటుందన్నారు. అనంతరం మున్నూరు కాపు కళ్యాణ మండపంలో అభినందన సభ తో పాటు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు జావిద్ అక్రమ్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దయాకర్ గౌడ్, రాంభూపాల్, అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి, సిరికొండ గంగారెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ, బహిరంగ సభల జయప్రదం చేసేందుకు వేలాదిగా తరలిరండి

### ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసేందుకు వేలాదిగా కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం కోసం బీడీ కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశ ప్రజలకు, ముఖ్యంగా కార్మిక వర్గానికి చేసిన మేలేమీ లేదన్నారు. ఎన్నోఏళ్లు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా కాలరాస్తూ 4 కార్మిక వ్యతిరేక కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిందన్నారు. ముఖ్యంగా బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ - మతతత్వ విధానాలను ప్రతిఘటించాలన్నారు.మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామన్నారు. ఈ నేపథ్యంలోనే 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ కు దేశవ్యాప్త కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా ఈనెల 16న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ ర్యాలీ బహిరంగ సభలను జిల్లాలోని వేలాది కార్మికులు, ముఖ్యంగా బీడీ కార్మికులు, రైతులు, రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, నాయకులు కే. గంగాధర్, డి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ఆధ్వర్యంలో ఏసీపీ కి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ట్రాన్స్ జెండర్ ల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ టౌన్ ఏసిపి కిరణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందిస్తూ పసి పిల్లలను ఎత్తుకెళ్లే వారిని అపోహతో అమాయకులపై తిరుగుతున్నాయని, దీనిపై అవేర్నెస్ కోసం మేము కూడా అనేక ప్రయత్నాలు చేస్తున్నాము అని అన్నారు. మీకు ఎక్కడైనా ఘటన జరిగిన స్థలంలో 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు ఎన్నో సంవత్సరాలుగా నిజామాబాద్ లో నివసిస్తున్నారని, నిజామాబాద్ జిల్లా ప్రజలు వాళ్లని ఎంతో ఆదరిస్తూ వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. వారిలో కొంతమంది భిక్షాటన కూడా చేస్తున్నారని తెలిపారు. శుభకార్యాలకు కూడా వారిని ఆహ్వానిస్తారని దయతో ఆర్థిక సహకారం కూడా అందిస్తుంటారన్నారు. ఈ మధ్యకాలంలో చిన్నపిల్లల్ని ఎత్తుకెళుతున్నారని సోషల్ మీడియాలో, ఇతర ప్రచారాలను నమ్మి భయంతో వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. వారు బ్రతుకుదేరువు కోసం గ్రామాలలో, గల్లీలలో తిరుగుతుంటారు తప్ప పిల్లల్ని ఎత్తుకెళ్తున్నారని అపోహతో ఈమధ్య ఆలూరు మండలం దేగం గ్రామంలో మా ట్రాన్స్ జెండర్ ను ఆధార్ కార్డు, లైసెన్స్ కార్డు చూపించినా నమ్మలేకపోయారని, చివరికి దిక్కుతోచని పరిస్థితిలలో బట్టలు విప్పి కూర్చున్నారన్నారు. తరువాత గ్రామ పెద్దలు జోక్యం చేసుకొని విడిపించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నిజామాబాదులో జరిగిన సంఘటన కూడా అలాంటిదే మతిస్థిమితం లేక తిరుగుతున్న వీరికి సంబంధించిన వ్యక్తిని పట్టుకొని కొట్టడంతో ఆ వ్యక్తి తరువాత చనిపోవడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్లు కూడా మనుషులేనని, వీరిపై జరుగుతున్న దాడులతో ట్రాన్స్ జెండర్లు ఇంటికే పరిమితం అవుతున్న పరిస్థితి ఉందన్నారు. కావున వీరిపై దయ తలచి ప్రజల్లో ఈ అపోహ పొయ్యే విధంగా ప్రచారం, అవగాహన కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ట్రాన్స్ జెండర్ ల వద్ద ఆధార్ కార్డులు కూడా ఉన్నాయని, పిల్లల్ని ఎత్తుకెళ్లేవారిగా కావాలనే కొందరు సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వీళ్ల బ్రతికేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ ల అధ్యక్ష కార్యదర్శులు ఓ. గంగా, జరీనా, అలక, వీ. రక్ష, ఎం. శ్యామల, హారతి, లతా, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మీరు ఇచ్చిన ఆదేశాలను పాటించండి.చర్యలు తీసుకోండి

### రాష్ట్ర సచివాలయంలో సీపీఐ వినతి.

### దళారులు పేద ప్రజల నుండి 10 నుండి 15 లక్షలు వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారు...ఉమామహేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మేడ్చల్ జిల్లా గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 326,329,307,342 లలో అక్రమంగా నిర్మించబడిన 2500 గృహాలను కూల్చివేయ్యాలని మీరు గత సంవత్సరం మే నెల 13 వ తేదీన జారీచేసిన ఆదేశాలను ఇప్పటివరకు అమలు చేయకుండా మరిన్ని అక్రమ నిర్మాణాలు ఏర్పడుతున్నాయని కావున వెంటనే వాటిని కూల్చివేయ్యకుండా తాత్సారం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చివేయ్యాల్సిందిగా నేడు సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్, నాయకులు ప్రభాకర్ నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మునిసిపల్ సెక్రెటరీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయంగా ప్రభుత్వ భూమిని దళారులు పేద ప్రజల నుండి 10 నుండి 15 లక్షలు వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని, దీని పై సీపీఐ అనేక పోరాటాలు చేసి,పత్రికలలో వార్తలు వస్తే నాడు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చి 2500 అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే కూల్చి వేయ్యాల్సిందిగా మునిసిపల్ ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి ఆదేశాలు జరిచేసారని కానీ కలెక్టర్, ఆర్ డి ఓ, ఎమ్ ఆర్ ఓ లు ఎటువంటి చర్యలు తీసు కోకపోవడం వల్ల ఇంకా వేలాదిగా కొత్త నిర్మాణాలు వెలిసాయని,అపుడపుడు తూతుమంత్రంగా చర్యలు తీసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని వెంటనే మీరిచ్చిన ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు..


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
15-02-2024


# దేవాలయ అభివృద్ధిలో భాగం అవ్వడం నా అదృష్టం...

**వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

**దేవాలయ అభివృద్ధి కి తన తండ్రి కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం గుడికి 7 లక్షలు ఆర్థిక సాయం... వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని బేగంపేట్ డివిజన్ లో గల మాతాజీ నగర్ శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి పునర్ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో మాతాజీ నాగర్ వాసులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని కలిసి శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయానికి తగిన సాయం చేయాలని కోరగా, స్పందించి దేవాలయ అభివృద్ధి పనులకై తన తండ్రి కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం గుడికి 7 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో భాగమవ్వడం తన అదృష్టం అని అన్నారు. దైవ సేవకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. కాలనీవాసులు దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోవింద్, నరేష్, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన డీఆర్డీఏ పీ.డీ సాయాగౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీ.ఆర్.డీ.ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ గా డీ. సాయాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీ.ఆర్.డీ.ఏ అధికారులు, సిబ్బంది పీ.డీకి స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా పీ.డీ గా కొనసాగిన చందర్ రాథోడ్ బదిలీ కాగా, ఆయన స్థానంలో సాయాగౌడ్ కు ప్రభుత్వం పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు పీ.డీ సాయాగౌడ్ బుధవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

## రోటరీ క్లబ్ జేమ్స్ ఆధ్వర్యంలో షీ టీంల అవగాహన కార్యక్రమం

**ఫిర్యాదు కోసం 100, కాల్ లేదా 1930 నంబర్లకు ఫోన్ చేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో షీ–టీం ల ప్రాముఖ్యతను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్రంలోని మహిళల రక్షణ, భద్రత కోసం 2014 అక్టోబర్ 24వ తేదీన షీ–టీం ల ను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థినిల పట్ల వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరిలను అరెస్టు చేసి చట్ట ప్రకారంగా శిక్షించటం, ఈవ్ టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం, పట్టుబడితే వారిపైన నిర్భయ కేసును నమోదు చేయటం షీ టీం ముఖ్య ఉద్దేశమన్నారు. షీ టీం లో ఫిర్యాదు చేయాల్సిన వారు 100, 1930 నంబర్ లకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకం విజయకాంతరావు, బంగారు వీర బ్రహ్మం, ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు ఫణి, రామచందర్, షీ టీం కానిస్టేబుళ్లు నాగరాజు, హరిత తదితరులు పాల్గొన్నారు.

## దాహమేసిన నీటి చుక్క దొరకపోయే....

**ఊపిరి ఆగిపోయే పరిస్థితి వచ్చిన ఆక్సిజన్ అందకపోయే....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నేటి కలియుగంలో మనుషులనే మనుషులు ద్వేషించుకోవడం,ఎదుటివాడు బాధపడతా ఉంటే అతడిని నరకయాత్ర చేయించే ప్రయత్నాలు చేయడం నేటి యుగానికి కొత్త ట్రెండ్గా మారింది. అప్పటి కాలంలో ఒకరు బాధలో ఉన్నారంటే శత్రువైన సరే అతడి నీ బాధ నుండి బయట ఎలా తీయాలని ఆలోచన చేసేవారట. నేటి యుగంలో ఎవరైనా ఆపదలో ఉంటే అతన్ని ఇంకా ఎంతగానో తొక్కలి, అలా చేస్తే ఒకరిపైన మరొకరికి నమ్మకం జీవితాంతం ఉండదనే ప్రత్యేక ఉద్దేశంతోనే నేటి యుగానికి చెందిన కొందరు మానవులు ఆ ప్రయత్నాలు చెయ్యడం కొత్తేమీ కాదు.

## వేలంలో అత్యధిక ధర పలికిన దుకాణం అద్దె



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని హనుమాన్ మందిరానికి చెందిన వాణిజ్య దుకాణాల సముదాయంలో అద్దె కట్టలేదని సీజ్ చేసిన దుకాణం అద్దెకు ఇచ్చేందుకు వేలం నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో దుకాణం అద్దెకు తీసుకోవడానికి పలువురు వ్యాపారులు పాల్గొన్నారు. 16 వేలతో మొదలైన వేలం పోటాపోటీగా కొనసాగింది. వేలంపాటలో బోధన్ పట్టణానికి చెందిన రాజు పటేల్ అనే వ్యాపారి అత్యధికంగా 27,500రూపాయలకు దుకాణం దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాములు, ప్రవీణ్ మహారాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యూనివర్సిటీలకు తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రాష్ట్ర బడ్జెట్ లో తెలంగాణ యూనివర్సిటీలకు తక్కువ నిధులు కేటాయించడం సిగ్గు చేటని తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యు ప్రధాన కార్యదర్శి జయంతి, పి.డి.ఎస్.యూ సోషల్ మీడియా ఇంఛార్జి రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ కమిటీ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సదర్భంగా పి.డి.ఎస్. యూ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 8 శాతం లోపే నిధులు కేటాయించడం సరైంది కాదని, యూనివర్సిటీల అభివృద్ధి కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని, యూనివర్సిటీలు అభివృద్ధి చెందాలంటే అత్యధిక నిధులు కేటాయించడం అవసరమని అన్నారు. కావున బడ్జెట్ ను సవరించి యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని, తెలంగాణ యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీలో ఆడిటోరియం హెల్త్ సెంటర్, మినీ స్టేడియం నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కెసిఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కమిటీ సభ్యులు అక్షయ్, హన్మండ్లు, నవ్య, రేణుక, ప్రవీణ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శిఖం భూములను కాపాడి అక్రమ మొరం దందాను అరికట్టండి.




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

తమగ్రామ చెరువు శిఖం భూములను కాపాడి, అక్రమం మొరం దందాను కట్టాలని, మాక్లూర్ తహసీల్దార్ దార్ కు, చికిలి గ్రామస్తులు, వినతిపత్రం అందించారు. చికిలి గ్రామ ఒడ్డెట్ కుంట, మరియు రంగయ్య కుంట శిఖం భూములు, కబ్జాకు గురయ్యాయని, సర్వేచేసి ఈ భూములను కాపాడాలని, అలాగే చెరువులనుండి అక్రమంగ తరలించే మొరం దందాకు అడ్డుకట్టావేయాలని, చికిలి గ్రామ అభివృద్ధికమిటి, బుధవారం మాక్లూర్ తహసీల్దార్ దార్ షబ్బీర్ కు వినతిపత్రం ఇచ్చారు.కార్యక్రమములో వీడిసి కమిటీ సభ్యులు ముతన్న, గంగాధర్, సాయిలు, నాయుడు, తదితరులు యున్నారు.

## ఉమ్మడి జిల్లాలో ముగ్గురు పిఈటిలు రెజ్లింగ్ ఎన్ఐఎస్ కోర్సు పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు రెజ్లింగ్ క్రీడాంశంలో ఎన్ఐఎస్ సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని బోధన్ కు చెందిన సంతోషిని, కామారెడ్డి జిల్లాలోని హిమబిందు, వినోద్ కుమార్ ఈ కోర్సును పూర్తి చేశారు. రెజ్లింగ్ శిక్షకుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా పంజాబ్ రాష్ట్రంలోని పటియాలాలో 45 రోజుల ఈ సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించారు. వీరంతా ఎన్ఐఎస్ కోర్సు పూర్తి చేసి కోచ్ గా శిక్షణ ఇచ్చేందుకు అర్హులు. 45 రోజుల సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసుకున్న వీరంతా ఉత్తీర్ణత సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల రెజ్లింగ్ అసోసియేషన్ బాధ్యులు, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు వీరిని అభినందించారు.

**ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి**

## దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 103వ జయంతి వేడుకలు..

**ఘన నివాళులర్పించిన ముఖ్య అతిథి రాష్ట్ర దళిత నాయకులు కర్కపెంటయ్య**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరాసంజీవయ్య 103వ జయంతి ని మూసాపేట్ గూడ్స్షెడ్ రోడ్ అంబేద్కర్ స్టేట్యూ వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర దళిత నాయకులు కర్కపెంటయ్య విచ్చేసి అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ సంజీవయ్య అత్యంత పెదకుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని అంచెలంచలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2వ ముఖ్య మంత్రిగా,మొదటి దళిత ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి నిస్వార్థంగా సేవలందించారు. పేదరిక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారు. మాజీ ప్రధానులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ మన్నలను సంజీవయ్య పొందారు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శారదారెడ్డి,అంబేద్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, కర్క రవీందర్,బిసి నాయకులు భాశెట్టి నర్సింగరావు,జెల్ల రాము,అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కర్కనిఖిల్,శ్రీనివాస్, కర్క చిన్నసాయి,సదామహేష్, కర్క మహేష్,పెరుమాండ్ల నర్సింగ్, ఖాన్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## మీటర్లు ఇచ్చి తొలగిస్తారా....?

**గత ప్రభుత్వ అవినీతి అధికారుల ఒత్తిడితో డ్రామాలు చేస్తున్న ట్రాన్స్కో అధికారులు..**

**ఇబ్బందులకు గురవుతున్న వినియోగదారులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వినియోగదారులకు విద్యుత్ మీటర్లు ఇస్తూ గతంలో అవినీతి అధికారుల సూచన మేరకు ఇచ్చిన మీటర్లకు నోటీస్ లు ఇస్తున్నారు. దీని మూలంగా విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఖైత్లాపూర్ సర్వేనెంబర్ 1007 నెంబర్ లో విద్యుత్ మీటర్ కోసం చంద్రశేఖర్ రెడ్డి అనే వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్నారు. నిబంధన ప్రకారం దరఖాస్తుదారుడు అన్ని డాక్యుమెంట్లు సైతం పొందుపరిచాడు. సెల్ఫ్ డిక్లరేషన్ సైతం తీసుకున్న ట్రాన్స్కో అధికారులు మీటర్ మంజూరు చేశారు. వినియోగదారుడి నిర్మించిన రూమ్ వద్ద విద్యుత్ శాఖ సిబ్బంది మీటర్ ను బిగించారు. ఇంతవరకు బాగానే ఉంది. మీటర్ బిగించిన (టి ఎస్ ఎస్ పి డి సి ఎల్) ఎ ఈ, క్రింది స్థాయి సిబ్బందిపై పెత్తనం చేస్తున్న ట్రాన్స్కో ఉన్నత అధికారులు బిగించిన మీటర్ కు నోటీసులు ఇస్తూ వినియోగదారులను ఇబ్బందులు గురిచేస్తున్నారు. ప్రజలు కట్టిన పన్నులతో జీతభత్యాలు తీసుకుంటున్న ట్రాన్స్కో అధికారులు వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తీసుకొని కె పి హెచ్ బీ కాలనీ లో గల ట్రాన్స్కో అధికారుల తీరుపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యుత్ వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు...

## వర్ధన్నపేట నూతన ఏసిపిగా ఎ.నర్సయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




వరంగల్ జిల్లా వర్ధన్నపేట డివిజన్ నూతన ఏసీపీగా ఎ.నర్సయ్య బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతలకు ఎవరైనా భంగం కలిగించినా, కఠిన చర్యలు ఉంటాయని, శాంతి భద్రతల విషయంలో చట్టానికి ఎవరు అతీతులు కారని ఏసీపీ అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి, వారి సేవలను అందుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
15-02-2024



## ఆల్విన్ కాలనీ 124 డివిజన్‌లో క్రిస్టియన్ గ్రేవ్ యాడ్ నూతన కమిటీ ఎన్నిక

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసిన నూతన కమిటీ సభ్యులు


టైమ్స్ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



124 డివిజన్ ఆల్విన్ కాలనీ క్రిస్టిన్ గ్రేవియాడ్ నూతనకమిటీ ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యేఆరేకపూడి గాంధీని ఆల్విన్ కాలనీ డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కార్యక్రమంలో క్రిస్టియన్ గ్రేవియడ్ ప్రెసిడెంట్ పి.ఇశ్రాయిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ యం. రాజు, వైస్ ప్రెసిడెంట్ యం.శామ్యూల్, జనరల్ సెక్రటరీ యం. సత్యరాజు, జాయింట్ సెక్రటరీ యం.పి.రాజు, ట్రెజరర్ గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ నాగభూషణం మరియు దేవదాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ ఎంపీడీవోగా శ్రీ వాణి బాధ్యతల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా యు.శ్రీవాణి బాధ్యతలు చేపట్టారు.యాదాద్రి భువనగిరి జిల్లా నుండి బదిలీపై ఆమె అబ్దుల్లాపూర్ మెట్టుకు వచ్చి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించిన ఆర్. మమతా భాయి బదిలీపై మేడ్చల్ జిల్లా షామీర్పేట్ మండలానికి బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీ వాణి మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్ మండల పరిషత్ అధికారిగా మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సైకిళ్ళు, కంప్యూటర్, ప్రింటర్ పంపిణీ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:





వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఇతర గ్రామాల నుండి వచ్చి చదువుతున్న పేద విద్యార్థులకు ఇల్లంద గ్రామస్థులు పూర్వ విద్యార్థి ఈగ పురుషోత్తం స్మృతి ఆర్గానిక్ లిమిటెడ్ ఫౌండర్ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ షోలాపూర్ మహారాష్ట్రలో ఉంటూ, పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలన్న ఉద్దేశంతో సోమవారం ఆయన కుమారుడు స్వప్నిల్ జాయింట్ డైరెక్టర్, సిఎఫ్ఓ సుమారు18 మంది విద్యార్థులకు సైకిళ్లను, పాఠశాలకు కంప్యూటర్, స్కానర్, ప్రింటర్‌ను అందించారు. ఈ సందర్భంగా స్వప్నిల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కష్టపడి చదువు కుంటే మంచి ఉన్నత స్థాయి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయురాలు విజయ, గ్రామపంచాయితీ సెక్రటరీ రామారావు, ఈగ పురుషోత్తం బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు, సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మధుబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండల కేంద్రానికి నూతన ఎస్సైగా బుధవారం కడగండ్ల మధుబాబు బాధ్యతలు స్వీకరించారు. సిసిఎస్ మహబూబాబాద్ నుంచి మండలానికి బదిలీపై రావడం జరిగింది. ప్రస్తుత ఎస్సై బి సాయికుమార్ నుంచి మధుబాబు బాధ్యతలూ స్వీకరించారు.నూతన ఎస్సై సాయికుమార్ పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలూ స్వీకరించిన ఎస్సై మధుబాబు మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల ప్రజలంతా సహకరించాలని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.

## కోర్టు కానిస్టేబుల్ ప్రవీణ్‌కు తోటి పోలీస్ సిబ్బంది గౌరవంగా వీడ్కోలు

### తుంగతుర్తి పీఎస్ కు బదిలీ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తిరుమలగిరి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గత ఐదు సంవత్సరాలుగా కోర్టు బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రవీణ్ నేడు బదిలీపై తుంగతుర్తి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న తోటి పోలీస్ బృందం గౌరవంగా వీడ్కోలు పలికింది ఈ సందర్భంగా కానిస్టేబుల్ ప్రవీణ్ మాట్లాడుతూ గత ఐదున్నర సంవత్సరాలుగా నాకు సహకరించిన అధికారులకు నా తోటి సిబ్బందికి తిరుమలగిరి మండల పెద్దలకు మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు ఈ కార్యక్ర మంలో స్థానిక ఎస్సై కే సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

### తుని ఆశ్రమాదీశ్వరులు సచ్చిదానంద సరస్వతి మహాస్వామి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




అందరిలో ఆధ్యాత్మికమైన చింతన కలిగి ఉండాలని, దాని ద్వారా మానసిక ప్రశాంతత, మోక్షం కలుగుతుందని తుని ఆశ్రమాదిశ్వరులు సద్గురు సచ్చిదానంద సరస్వతి మహాస్వామీ అన్నారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టా మహొత్సవాలలో భాగంగా బుధవారం ప్రతిష్టాపన సందర్భంగా స్వామీజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. వసంత పంచమి రోజు ఈ విధంగా బొడ్రాయి ప్రతిష్టాపన చేసుకోవడం మహా అదృష్టం అని అన్నారు. మనుషులకు కావాల్సింది డబ్బు కాదని, మనుషుల మధ్య ప్రేమానురాగాలు ఉండాలని వారు తెలిపారు. రంగసాయిపేటలో అద్భుతంగా బొడ్రాయి ఉత్సవాలు జరుపుకోవడం చూస్తుంటే ఇక్కడి ప్రజలు అందరూ కలిసి మెలిసి ఎంతో ఐకమత్యంతో ఉన్నారని అర్థమవుతుందన్నారు. ముందు స్వామి నెహ్రూ సెంటర్ వద్ద, తరువాత శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద రెండు చోట్ల నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలలో పాల్గొని బొడ్రాయి ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వేద పండితులు వెలిదే నరసింహమూర్తి శర్మ, ప్రభాకర శాస్త్రి, భార్గవ శర్మ, ప్రదీప్ శాస్త్రి, స్థానిక కార్పొరేటర్ గుండు చందన, ఉత్సవ కమిటీ కన్వీనర్లు కొల్లూరి యోగానంద్, కెడల జనార్ధన్, గుండు పూర్ణచందర్, ఆర్.వై.ఎఫ్.సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళా సంఘ బాధ్యులు, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల పెద్దలు, పరపతి సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా శ్రీ సీతారామస్వామి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





శ్రీ సీతా రామస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సీతారాముల ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని స్వామివారికీ గ్రామస్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గల శ్రీ సీతారామ స్వామి 12వ ఆలయ వార్షికోత్సవ వేడుకలను బుదవారం ఆలయ నిర్వాహకులు అత్యంత వైభోవంగా జరుపుకున్నారు. ఉదయం నుండే గ్రామస్థులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పాలాభిషేకలు నిర్వహించారు.ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ అవరణలో హెూమంతో పాటు సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ....ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ రామ ఆలయాన్ని పునరుద్ధరణ కు గ్రామస్థులు పూనుకొని 12సంవత్సరాల క్రితం నూతనంగా ఆలయాన్ని నిర్మిచడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజున ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతందన్నారు.అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై ఐనవోలు పోలీసుల మెరుపు దాడులు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం ఉడుతగూడెం గ్రామ శివారులో పేకాట స్థావరాలపై ఐనవోలు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ... ఉడుతగూడెం గ్రామ శివారులో బుదవారం పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.10240ల నగదు, 07 సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## ఆదాం మృతదేహానికి నివాళులర్పించిన చేబ్రోలు వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




రావినూతల గ్రామానికి చెందిన దొండపాటి ఆదాం బుధవారం మృతి చెందడం జరిగింది. ఆదా మృతదేహాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు సందర్శించి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



దేవరుప్పుల మండలం,కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చిందం అంజయ్య-లక్ష్మి కుమారుడు చిందం మధు-శరణ్యల వివాహం జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో జరగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్.పాల్గొన్న కామారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు సజ్జన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దావెర అనిల్ కుమార్,రుద్రోజు చారి,రెడ్డి రాజుల రమేష్,నా రెడ్డి నరసింహారెడ్డి,మరాఠీ శివెందర్,తాటిపెల్లి కుమార్,తదితరులు.

## రంగశాయిపేట బొడ్రాయిలను దర్శించుకున్న జడ్జి కంచ ప్రసాద్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ నగరం రంగసాయిపేటలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా ఉదయము 11:11 నిమిషములకు ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్ దంపతులు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు ప్రదీప్ శర్మ, భార్గవ్ శాస్త్రి, నరసింహమూర్తి శాస్త్రి, ప్రభాకర్ శర్మ, 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, బొడ్రాయి కమిటీ కన్వీనర్లు కొల్లూరి యోగానంద్, కెడల జనార్ధన్, గుండు పూర్ణచందర్, రంగసాయిపేట యూత్ ఫోర్స్ సభ్యులు, వివిధ కుల సంఘ పెద్దలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండలంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16వ తారీఖున జరిగిన సమ్మెకు గ్రామీణ బంధువులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాసు ఏఐటీయూ జిల్లా నాయకులు రాజారాం శ్యాంసుందర్ ప్రగతిశీల జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు పేర్ల నాగయ్యలు కోరారు ఈరోజు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బందును జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది తదనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న సంపదను కొద్దిమంది చేతుల్లో పెట్టి ఎక్కువ శాతం ఉన్న పేద మధ్యతరగతి వర్గాలకు అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని కోరారు కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు భారీ ఎత్తున రాయితీలు ఇస్తూ పేద ప్రజలను కార్మికులను రైతులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు మతతత్వాన్ని ప్రోత్సహిస్తూ మన దేశ రాజ్యాంగాన్ని లౌకిక రాజ్యాన్ని కించపరిచే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని అన్నారు నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతుందని అన్నారు నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్న ఇంకా ఈ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా యువత రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు దేశంలో ప్రజాస్వామ్యం కూని అయిందని ఇదేంటి అని అడిగే వారిని నిర్బంధించడం జైల్లో పెట్టడం జరుగుతుందని అన్నారు అందుకే ఈ ప్రభుత్వాన్ని అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ 16న జరిగే బందుకు అందరూ సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు పల్లా సుదర్శన్ విష్ణుమూర్తి దుర్గయ్య గొడ్డలి నరసయ్య నాగరాజు పరుశురాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
15-02-2024


# రహదారి ప్రక్కనే చెత్త డంపింగ్...





## బాసర రహదారి పై ప్రయాణికుల ఇబ్బందులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నవీపేట్ మండల కేంద్రంలో రోడ్డు పక్కన చెత్త డంపింగ్ సమస్య వాహనదారులను, అధికారులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఇంటింటా సేకరించిన చెత్తను నవీపేట్ -బాసర్ మార్గాల్లో రోడ్లపైనే పడవేయడంతో కంపు కొడుతున్నాయి. ఆమార్గాల్లో ముక్కు మూసుకోకుండా రాకపోకలు సాగించడం అసాధ్యంగా మారాయి. మండల కేంద్రం సమీపంలోనే నిత్యం రద్దీగా ఉండే నవీపేట్-బాసర్ ప్రధాన రహదారి ప్రక్కనే చెత్త డంప్ చేయడంతో సరస్వతీ దేవి ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర్ వైపు వెళ్ళే భక్తులకు, ప్రయాణీకులకు,వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. నవీపేట్ గ్రామంలో సేకరించిన చెత్తను రోడ్డు పక్కనే పడవేయడం వల్ల చాలా సందర్భాల్లో ఈచెత్త కాలిపోవడంతో పొగ కమ్ముకొని రహదారులు కనిపించడం లేదు. ఆసమయాల్లో వాహనదారులు ప్రమాదాలకు జరుగుతాయని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చేస్తారో వేచి చూడాలి మరి.

# ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలను ఉపసహరించుకోవాలని కోరుతూ బుదవారం ఎడపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆద్వర్యంలో దర్నా నిర్వహించారు. అఖిలభారత ప్రగతిల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలను ఉపసహరించుకోవాలని గతంలో అనేక పోరాటలు చేశామని, 740 మంది రైతులు త్యాగ ఫలితం తో పార్లమెంట్లో ప్రదాన మంత్రి మోడీ మూడు చట్టాలను సంపూర్ణంగా ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చారని,కాని ఇప్పటికీ ఉపసంహరించుకోకపోవడంతో రైతులు మరో మారు ఆందోళనకు సిద్ధమయ్యారని అన్నారు. హర్యానా, పంజాబ్, చతిస్గడ్ రహదారుల్లో రోడ్లకు అడ్డంగా మేకులు బాతి రైతులు ఢిల్లీ సరిహద్దుల్లోనే అరెస్టు చేస్తూ నిన్న మంగళవారం 13 తేదీన ఢిల్లీకి వెళ్తున్న రైతులపై బాష్పవాయును, జలపిడుగులను ఉపయోగించడానిన ఆయన తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసు నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు దేశానికి అన్నం పెట్టే రైతులు ఈ మూడు చట్టాలతో వ్యవసాయ రంగం దెబ్బతింటుందని, వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేవారు. అరెస్టు చేసిన రైతులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎడపల్లిమండల అధ్యక్షులు,శ్రీపతి మల్లేష్ ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి కాషా రవి, వైద్యనాథ్, ఎన్ అబ్రహం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్

## ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సి నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : సివిల్స్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్ వచ్చేసింది. 1,056 ఉద్యోగాల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ 2024 పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్ లో ఫిబ్రవరి 14న మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియను కూడా ప్రారంభించింది. బుధవారం నుంచి మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19న నిర్వహించ నున్నారు. దీంతో పాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 పోస్టులకు విడిగా నోటిఫికేషన్ ఇచ్చింది. టిఫికేషన్‌తో పాటు దరఖాస్తు ఫారమ్‌ను కూడా విడుదల చేసింది. దరఖాస్తు చేయడానికి ముందు వన్ టైమ్ రిజిస్ట్రేషన్చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి పొరపాటు జరగకూడదు. దరఖాస్తు చేసుకునే ముందు నోటిఫికేషన్‌ను జాగ్రత్తగా చదవడం అవసరమై ఉంటుంది. పరీక్షకు మూడు వారాల ముందు అడ్మిట్ కార్డ్‌ను విడుదల చేస్తారు.

# అపరిశుభ్రంగా తుంగతుర్తి పట్టణం...

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి పట్టణ కేంద్రంలో కొన్ని నెలలైనా మురికి కాలువలు శుభ్రం లేవు దుర్గంధ వాసనలతో దోమలతో రోగాల పాలు లబో దీబో అంటున్న గ్రామ ప్రజల దోమల మందు కొట్టే నాధుడే లేడు తుంగతుర్తి పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుండి కూడా గ్రామంలో కొన్ని వీధులు అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ ఎన్నోసార్లు అధికారులకు తెలియపరిచినప్పటికీ చూసి చూడనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు గగోలు పెడుతున్నారు . ఈ మురికి కాలువలు శుభ్రం చేసేది సంవత్సరానికి ఒకసారి వాటిలో బ్లీచింగ్ పౌడర్ వేయడం లేదు, దోమల మందు కొట్టడం లేదు, ఇక వీధులలో ప్రజలకు దోమల బెడదతో రోగాల పాలు ఇలా ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు అడిగినప్పుడు చేస్తామనడం తర్వాత దులుపుకోవడం ఇది తుంగతుర్తి పట్టణ పరిస్థితి ఇక గ్రామంలో కొన్ని వార్డులలో త్రాగునీటి సమస్యలు అటు గ్రామం చుట్టూ బావులు బోర్లు ఉన్నప్పటికీ భగీరథ నీరు వచ్చినప్పటికీ కొన్ని వీధులలో త్రాగునీడు రావడం లేదు అని గగ్గోలు పెట్టినప్పటికీ ఎన్నోసార్లు సర్వసభ్య సమావేశంలో చెప్పినప్పటికీ ఎన్నో నిధులు వెచ్చించినప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించక పోవడం చాలా దురదృష్టకరమంటున్నారు. ఎంతోమంది నేతలు మారినప్పటికీ తుంగతుర్తి పట్టణం మాత్రం ఏమీ మారలేదని ప్రతి నెల గ్రామానికి 10 లక్షల నుండి 12 లక్షలు వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బందికి వీధిలైట్లకు బావులు బోర్ల వద్ద ఉన్న బోర్లు కరెంట్ బిల్లులకే సరిపోవటం లేదని గ్రామ సర్పంచి గ్రామ ప్రజలకు చెప్పడం జరుగుతుందన్నారు. ఇలా ఉన్నప్పటికీ గ్రామ సభలు పెట్టినప్పుడు గ్రామంలోని పలు వీధుల వార్డు సభ్యులు గగ్గోలు పెట్టినప్పటికీ నిధులు లేవని ఏమైనా సీసీ రోడ్లకు మురికి కాలువలకే పరిమితమైనట్లుగా గ్రామపంచాయతీ నిధులను వాటికి తప్ప దేనికి లేదన్నట్లుగా వారి ఇష్టం వచ్చినట్లు ఖర్చులు పెట్టి లెక్కలు చేయిస్తూ చేతులు దులుపుకున్నారు ఇంత జరిగినప్పటికీ ఎన్నోసార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం జిల్లా కలెక్టర్ మాత్రం మా గ్రామానికి వచ్చిన దాఖలాలు కనిపించలేదు ఇక మా గ్రామాన్ని ఎవరు బాగు చేస్తారో అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా గ్రామంలో త్రాగునీటి సమస్య చాలా ఉన్నది గతంలో ఒక వాటర్ ప్లాంట్ ఉండేది గత మూడు సంవత్సరాల నుండి అది రిపేరుకు వచ్చి కరాబ్ అయినది అయినా దానిని బాగు చేయించడం లేదు 20 రూపాయల క్యాన్కు పది రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు అయినా పట్టించుకోని మండల అధికారులు మండల అధికారి ఆఫీసు ఆఫీసు చుట్టూ మురికి కాలువల కంపు అయినా శుభ్రం చేయని గ్రామపంచాయతీ సిబ్బంది ఇంత జరుగుతున్నా కూడా మండల అధికారులు ఎంపీపీ గ్రామంలోని ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పట్టించుకోరు ఇక మా గ్రామాన్ని ఎవరు బాగు చేస్తారు .?

# చేతకాకుంటే రాజీనామా చేయ్

(మొదటి పేజీ తరువాయి)..



అని హరీశ్‌రావు నిలదీశారు. కల్వకుర్తి ఎత్తిపోతల విషయంలో చంద్రబాబు, రాజేశేఖర్ రెడ్డి కాలయాపన చేశారు. బాబు శిలాఫలకాలు వేస్తే రాజశేఖర్ రెడ్డి మొక్కలు పెంచారు.. రాజశేఖర్ రెడ్డి శిలాఫలకాలు వేస్తే బాబు మొక్కలు పెంచారు. కానీ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. 2014లోనే 90 శాతం పూర్తి చేశామని చెప్పారు. మరి 13 వేల ఎకరాలకు ఆయకట్టు ఇచ్చారు. కల్వకుర్తి కింద 3 లక్షల 30 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉండే. మరి ఎందుకు ఇవ్వలేదు. మేం వచ్చిన తర్వాత దృష్టి పెట్టి 3 లక్షల 7 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. కెనాల్స్ బాగు చేసి నీళ్లు అందించాం. కాళేశ్వరంలో కూడా 90 శాతం మేజర్ పనులు అయిపోయాయి. కేవలం మైనర్స్, సబ్ మైనర్స్ తవ్వాలి. మేం కల్వకుర్తిలో చేయలేదా..? మీరు కాళేశ్వరంలో చేయలేరా..? అని ప్రశ్నించారు. నెట్టెంపాడు కింద మీరు 90 శాతం పూర్తయిందని చెప్పి 2,300 ఎకరాలకు సాగునీళ్లు ఇస్తే.. మేం పెండింగ్ పనులు పూర్తి చేసి లక్షా 40 వేల ఎకరాలకు నీళ్లందించాం. బీమా కింద 12 వేల ఎకరాలకు మీరు నీళ్లు ఇస్తే.. మేం కాల్వలు పూర్తి చేసి లక్షా 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. కాళేశ్వరం విషయంలో మీరు చేయాల్సింది కాల్వలు తవ్వి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వండి. మేడిగడ్డపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తానే ఓపెన్‌గా డిమాండ్ చేశాను. నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుని పునరుద్ధరణ చర్యలు చేపట్టండి. ఆలస్యం చేస్తే ప్రజలకు సాగు, తాగునీటికి కష్టాలు వస్తాయని హరీశ్‌రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజె క్టు ఆయకట్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దుష్ప్రచారం చేస్తోంది మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కొత్త ఆయకట్టు 98,570 ఎకరాల గురించే మాట్లా డుతుందని తెలిపారు. కాళేశ్వరం కింద మొత్తం 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ఆయకట్టు గురించి ఇంజినీర్లు చెప్పబోతుంటే వారిని దబాయించే ప్రయత్నం చేశారు సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు. మంత్రులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం.. 98570 ఎకరాలు కొత్త ఆయకట్టు అని పేర్కొన్నారు. 15 రోజుల క్రితం కొండా సురేఖ రంగనాయక సాగర్ నీటిని విడుదల చేస్తూ లక్షా 10 వేల ఎకరాలకు నీళ్లు విడుదల చేస్తున్నానని చెప్పారు. మరి మంత్రుల రిపోర్టుకు, కొండా సురేఖ మాటలకు తేడా ఉంది కదా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 456 చెరువులను కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్స్ ద్వారా కలపడం జరిగింది. దీనికింద 39,146 ఎకరాలకు నీళ్లు వచ్చాయన్నారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం నీళ్లను కలిపిన తర్వాత.. అక్కడ కూడా 2143 చెరువులను నింపడం జరిగింది. దాంతో ఒక లక్షా 67 వేల 50 ఎకరాలకు నీళ్లు వచ్చాయి. ఇది కాకుండా ఎస్సారెస్పీ స్టేజీ 1లో తొమ్మిదిన్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే ఐదారు లక్షలకు మించి నీళ్లు పారలేదు. కానీ కాళేశ్వరంతో కనెక్ట్ చేసిన తర్వాత తొమ్మిదిన్నర లక్షల ఎకరాలకు నీళ్లు పారాయి. ఎస్సారెస్పీ స్టేజీ-2ని గత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేదు. సర్కారు తుమ్మలు మొలిస్తే.. మేం పునరుద్ధరించాం. కాళేశ్వరం ప్రాజెక్టును అనుసంధానం చేసి రెండు పంటలకు నాలుగన్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. కాంగ్రెస్ హయాంలో ఒక్క చుక్క నీరు రాలేదు. కాళేశ్వరం నీళ్లతో పంటలు కాపాడుకున్న పరిస్థితి. వాస్తవానికి కొత్త ఆయకట్టు కానీ, చెరువుల కింద వచ్చిన ఆయకట్టు కానీ, స్థిరీకరణ చేసింది కలిపితే మొత్తం 20 లక్షల ఎకరాలకు ప్రయోజనం అందింది కాళేశ్వరం ద్వారా. ఈ వాస్తవాన్ని మరుగున పెట్టి కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం వరద, బురద రాజకీయాలకు పాల్పడుతోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని.. రేపటి తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు జీవధార అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ భూముల్లో పెరిగిన ఊటలు, ఉబికివస్తున్న బోరు బావులు కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు. కూడవెల్లి, హల్దీవాగు, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కింద పచ్చని పంటలు కనబడుతున్నాయంటే అది కాళేశ్వరం ఫలితమే అని చెప్పారు. బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన దాని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టను డ్యామేజ్ చేయాలని దుష్ట పన్నాగానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోంది. తీవ్రంగా ఖండిస్తున్నాం ఆ సంఘటనను అని తాము అసెంబ్లీలో ఇప్పటికే చెప్పాం. ఏ విచారణకైనా సిద్ధమని మేం అసెంబ్లీలో చెప్పాం. దోషులను కఠినంగా శిక్షించాలని చెప్పాం. కానీ పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరాం. కానీ ప్రభుత్వం పునరుద్ధరణ మీద దృష్టి పెట్టకుండా దుష్ట రాజకీయాలకు పాల్పడుతోంది. గత చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగలేదన్నట్టు చేస్తున్నారు. మన ఉమ్మడి రాష్ట్రంలో 1958లో కడెం ప్రాజెక్టు కట్టగానే గేట్లతో సహా కొట్టుకుపోయింది. తిరిగి పునరుద్ధరించారు. తిరిగి 1995లో కట్ట మొత్తం కొట్టుకుపోయింది. 1981, 1999లో సింగూరు డ్యాం పాక్షికంగా కొట్టుకుపోయింది. 2010లో ఎల్లంపల్లి బ్యారేజీ స్పిల్ వే కొట్టుకుపోయింది. 2004లో సాత్నాల ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ కొట్టుకుపోయింది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఇవాళ్టికి కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్టలో ఫ్లై ఓవర్ కడుతుంటే కూలిపోయింది. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. పోలవరంలో డయాఫ్రేమ్, గైడ్ వాల్స్ కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఏదన్న మేజర్ ప్రాజెక్టు నిర్మించినప్పుడు ఇలాంటి ఘటనలు జరిగితే చర్యలు తీసుకుంటారు. రైతాంగానికి నష్టం జరగకుండా పునరుద్ధరణ చర్యలు తీసుకుంటారు. కానీ ఈ ప్రభుత్వం కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# రుణమాఫీ ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?

(మొదటిపేజీ తరువాయి)




కడియం శ్రీహరి హితవు పలికారు. ఓట్ ఆన్ బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయి. దానికి అనుబంధంగా ఎన్నో ప్రాజెక్ట్‌లు నిర్మించుకున్నాం. నీటి నిల్వ నిల్వ సామర్థ్యం పెరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలతో తెలంగాణలో పెద్ద ఎత్తున పంటలు పండుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు. మేడిగడ్డ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని వెంటనే రిపేరు చేయాలన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మరమ్మతులు చేసుకోవాలేగానే ప్రాజెక్టే సరి కాదన్నట్లు మాట్లాడటం సరికాదన్నారు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా సభలో కోరం లేదంటూ భారాస అభ్యంతరం తెలిపింది. సమావేశాల నిర్వహణకు అవసరమైన సభ్యులు ఉన్నారని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తమ పార్టీ తరపున సరైన సంఖ్యలో సభ్యులు ఉన్నప్పటికీ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లేలా భారాస సభ్యులు వ్యవహరిస్తున్నారన్నారు. సభను 10 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా.. ఆరు నిమిషాలు ఆలస్యంగా మొదలుపెట్టడం సరికాదని భారాస ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కేవలం పది శాతం మంది సభ్యులు ఉంటే కోరం సరిపోతుందని.. అన్నీ తెలిసినా మాజీ మంత్రి హరీశ్‌రావు బుల్ డోజ్ చేస్తున్నారని శ్రీధర్‌బాబు ఆరోపించారు. తమకు వేరే ఉద్దేశాలేమీ లేవని.. సభ నిర్వహణకు సహకరిస్తున్నామని భారాసకు చెందిన మరో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అధికార పార్టీ సభ్యులను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్‌పై చర్చ జరుగుతుంటే సీఎం, డిప్యూటీ సీఎం సభలో లేరని కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. తమతో పాటు అధికారులు కూడా ఉన్నారని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. డిప్యూటీ సీఎం వచ్చాక వివరణ ఇస్తారన్నారు. అనంతరం చర్చను కొనసాగించారు.

# ఢిల్లీ శివార్లలో టెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

ఠాకూర్ అన్నారు. వారి డిమాండ్లపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని రైతులను కోరారు. మరోవైపు రైతు సంఘాల నేతలను చర్చలకు కేంద్రం ఆహ్వానించింది. వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర రైతుల నిరసనలపై రియాక్ట్ అయ్యారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ చలో చేపట్టిన రైతులను అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తారని వార్తలు వస్తున్నాయని.. వాళ్లు నేరస్థులు కాదన్నారు. అన్నదాతలతో చర్చలు జరపాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ మద్దతుగా నిలిచింది. 'ఢిల్లీ చలో' కార్యక్రమానికి సపోర్ట్ చేసింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు స్మాల్ బ్రేక్ ఇచ్చింది. రాహుల్ గాంధీ ఢిల్లీ సరిహద్దుల్లో ఉన్న రైతులను కలుస్తారని కాంగ్రెస్ ప్రకటించింది.

# తెలంగాణలో వీధి కుక్కలు సైర విహారం

## ఒకే రోజే 29 మందిపై దాడి

హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణలో వీధి కుక్కలు సైర విహారం చేస్తున్నారు. కనిపించిన వాళ్లపై దాడి చేస్తున్నాయి. పిక్కలు పట్టేస్తూ.. గజగజా వణికిస్తున్నాయి. ఒక్క రోజులోనే.. ఏకంగా 29 మందిపై దాడికి పాల్పడడం కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లో 14 మందిపై ఒకే కుక్క దాడి చేసింది. బాసరలో ఏకంగా 15 మంది కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కుక్క కాటుకు గురి అయినవారిలో కొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొందరికి స్వల్పంగా గాయాలయ్యాయి. అందరి పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు తెలుస్తోంది. మంగళవారం రాజేంద్ర నగర్ పరిధిలోని పోచమ్మ ఆలయం దగ్గర చాయ్ అమ్ముకుంటున్న రమేష్(35)తో పాటు అక్కడే ఆడుకుంటున్న కౌశిక్ కుమార్(4)పై పిచ్చి కుక్క దాడి చేసింది. స్థానికులు తరమటంతో.. అక్కడి నుంచి నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(నార్మ్) మెయిన్ గేటు దగ్గరికి వెళ్లింది. అక్కడ విధులు నిర్వహిస్తోన్న సెక్యూరిటీ సిబ్బందిని కరిచింది. మళ్లీ అదే కుక్క అక్కడి నుంచి వెళ్లగొట్టటంతో.. మళ్లీ పోచమ్మ దేవాలయం వీధిలోకి వచ్చింది. ఆ దారి వెంట వెళ్తున్న ఎస్కే సింగ్, రామకృష్ణ, శరత్ కుమార్, రమేశ్, చెన్నయ్య, మల్లిక, ఆండాలు, నరేందర్, రాజ్‌వీర్, యాదగిరి, రంగన్న, జాకీర్, కౌశిక్ కుమార్, రాజును కరిచింది. వీళ్లందరికీ.. రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. వసంత పంచమి సందర్భంగా బాసరకు ఓవైపు భక్తులు పోటెత్తారు. మరోవైపు వారిపై కుక్కలు రెచ్చిపోయాయి.

TIMES OF VARTHA (15-02-24)R_times of varha main (13-2).qxd 2/15/2024 6:05 AM Page 8



# మాతృభాషను రక్షించుకోవాలి

- తల్లిదండ్రులు పిల్లలకు మాతృభాషను నేర్పించాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి



హైదరాబాద్,ఫిబ్రవరి14 : ప్రతి ఒక్కరు తమ మాతృభాషను రక్షించుకోవాలని ఇంగ్లీష్ పై మోజు ఉండాలి కానీ తమ మాతృభాషను చంపుకోకూడదని అందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాషను విధిగా నేర్పించి మాతృభాషను రక్షించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వసంత పంచమి( శ్రీ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకొని అంబర్పేట లోని మహంకాళి ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి తమ మాతృభాషను రక్షించుకోవాలని ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలకు మాతృభాషను నేర్పించాలని ఇతర భాషలపై మోజు పెంచుకోవాలి తప్ప తమ మాతృభాషను చంపుకోకూడదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా కేంద్రప్రభుత్వం మన దేశంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఇంకా నెలకొని ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక సంస్థలు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా దేశంలో నిరక్షరాస్యతను పారద్రోలి అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని అందులో ప్రాంతీయ భాషలకు కూడా ప్రాధాన్యాన్ని కల్పించడం జరిగిందని ఎవరైనా తమకు నచ్చిన మాతృ భాషలో చదువుకోవచ్చు పరీక్షలను రాయవచ్చని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి జన్మదినం సందర్భం 108 కలశాల జలాలతో అభిషేకం చేశారు. పద్మశాలి సంఘం తరపున అందజేసిన చేనేత పట్టువస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు

## బీఆర్ఎస్‌తో కలిసి పని చేయమని కాంగ్రెస్ చెప్పగలరా?

## అసెంబ్లీ లో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అయితే.. అసెంబ్లీ లో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు. చేయదు కూడా అని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పని చేశాయి, భవిష్యత్ లోనూ పని చేస్తాయి. కలిసి పని చేయమని చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కోరడం లేదని, గతంలో పీసీసీ అధ్యక్షులుగా సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారన్నారు. సీఎం తో పాటు, మేడిగడ్డ పర్యటన పిక్నిక్ వెళ్ళి లంచ్ చేసి వచ్చారని, కాళేశ్వరం పర్యటన గతంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెళ్లి పర్యటించారన్నారు మహేశ్వర్ రెడ్డి. కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ పరిశీలించి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం కోరితే..48 గంటల్లో కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కి కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు మహేశ్వర్ రెడ్డి.అంతేకాకుండా.. దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ%ా%? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలన్నారు మహేశ్వర్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ%? అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు మహేశ్వర్ రెడ్డి. ప్రజల మభ్యపెట్టే మోసపూరిత బడ్జెట్ అని, 2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారన్నారు.

# టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర

## ఒక్కరోజే బస్సుల్లో 65లక్షల మంది ప్రయాణం



హైదరాబాద్,ఫిబ్రవరి14 : టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క సోమవారం రోజే బస్సుల్లో 65 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంతో సరికొత్త చరిత్ర సృష్టించింది. సంస్థ హిస్టరీలోనే అత్యధికంగా 106.02 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైంది. రెండు నెలల క్రితం రేవంత్ సర్కార్ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభించింది. ఈ పథకం ఇప్పటికే గ్రాండ్ సక్సెస్ అయింది. ఎక్కువగా హైదరాబాద్‌తో పాటు వేములవాడ, కాళేశ్వరం సహా వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే రూట్లలో ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు. మొత్తంగా ఈ అద్భుత అవకాశాన్ని మహిళలు చక్కగా వినియోగించుకుంటున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఒకటి. ఈ హామీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఎండీతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టిన రోజు అయిన డిసెంబర్ 9 నుంచి అమలులోకి తీసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం అమలుతో.. 60 శాతం మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం టీఎస్ఆర్టీసీ వద్ద అద్దె వాటితో కలిపి మొత్తం 9,100 బస్సులున్నాయి. ఉచిత ప్రయాణం వల్ల రోజువారీ అదనపు ప్రయాణికుల సంఖ్య 12 లక్షల నుంచి 15 లక్షలకు చేరింది. మహాలక్ష్మి పథకం మొదలైన తర్వాత ఆర్టీసీకి అదనంగా 150 బస్సులు సమకూరాయి. ఇంకా 4 వేల అదనపు బస్సులు కావాల్సి ఉంది. దీంతో కొత్త బస్సులు కావాలని ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారు. 2,000 మంది డ్రైవర్లను ఉన్నపళంగా రిక్రూట్ చేసుకోవాలని ప్రతిపాదించారు. దాంతో ప్రభుత్వం దశల వారీగా కొత్త బస్సుల్ని ప్రవేశపెడుతోంది. వీలైనంత త్వరగా ఎక్కువ బస్సుల్ని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.

# కేసీఆర్ మాట్లాడిన తీరుపై చర్చించేందుకు సిద్ధమేనా ?

- చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం లేదు
- మేడిగడ్డ కుంగిపోతే నీళ్లు నింపడం ఎలా సాధ్యమవుతుంది
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఫిబ్రవరి14 : ఆరవ రోజు అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా జరుగుతున్నాయి.మేడిగడ్డ మొత్తం కుంగిపోయి ఉంటే.. చూడటానికి కూడా రాని బీఆర్ఎస్ సభ్యులు.. బ్యారేజీ కుంగుబాటుకు కాంగ్రెస్సే కారణమని ఎలా మాట్లాడుతారని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఫైరయ్యారు. ఇరిగేషన్ పై తెలంగాణ అసెంబ్లీలో రసాభాస జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం హోదాలో ఉన్న ఒక వ్యక్తి గురించి ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉన్న కేసీఆర్ మాట్లాడిన తీరును తప్పుబట్టారు. ఏం పీకడానికి మేడిగడ్డ వెళ్లారని అనడం సబబు కాదన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్యాంట్ ఊడపీకారని, ఉన్న అంగీని కూడా ప్రజలు పీకేస్తారన్నారు. ముఖ్యమంత్రిని ఏం పీకడానికి వెళ్లారని అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిన్న నల్గొండలో బీఆర్ఎస్ నిర్వహించిన సభలో కేసీఆర్ మాట్లాడిన తీరుపై చర్చించేందుకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వస్తే.. రేపు సాయంత్రం వరకూ చర్చించేందుకు తాము సిద్ధంగానే ఉన్నామన్నారు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం లేదన్నారు. మేడిగడ్డపై ప్రజలకు సమాధానం చెప్పలేక కేసీఆర్ ఫాంహౌస్ లో పడుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ చూడటానికి మేడిపండులా ఉందని దుయ్యబట్టారు. మేడిగడ్డ కుంగిపోతే నీళ్లు నింపడం ఎలా సాధ్యమవుతుందని బీఆర్ఎస్ సభ్యుల్ని ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రులుగా పనిచేసిన హరీష్ రావు, కేసీఆర్ లకే మేడిగడ్డ బాధ్యతల్ని అప్పగిస్తామని, మేడిగడ్డలో నీళ్లు నింపి.. అన్నారం, సుందిళ్లలో నీళ్లు ఎలా పోస్తారో చేసి చూపించాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ వీధి నాటకాలు ఆడుతున్నారని, చర్చకు రావడానికి భయమేసే మేడిగడ్డను చూడటానికి రాలేదని దుయ్యబట్టారు.అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 నెలలైనా పూర్తి కాకుండానే ఆరు గ్యారెంటీలపై అబద్ధాలు చెప్పామనడం సరికాదన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి, లక్షరూపాయల రుణమాఫీ హామీలను బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గాలికి వదిలేసిందని విమర్శించారు. తామిచ్చిన ఆరు గ్యారెంటీలను చేసి చూపిస్తామన్నారు. ప్రజలు రెండేళ్లు అవకాశమిచ్చినా.. విద్యను, వైద్యను గాలికి వదిలేసి, నిరుద్యోగులను మోసం చేసి, రైతులను నిట్టనిలువునా ముంచేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ దే నని ఎమ్మెల్యే రాజగోపాల్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చేసి చూపిస్తామన్నారు. దమ్ముంటే కేసీఆర్ ను అసెంబ్లీకి రమ్మనండి అని అడిగితే.. పారిపోతారని విమర్శించారు. అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

# కేసిఆర్‌ను దూషిండడమే పనిగాపెట్టుకున్నారు

- రేవంత్ రెడ్డి హుందాతనం మరిచారు
- ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు
- ప్రజల సంక్షేమం గాలికి వదిలేసారు
- మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు
- తెలంగాణ భవన్‌లో మీడియాతో ఎమ్మెల్యే కడియం



హైదరాబాద్,ఫిబ్రవరి14 : సీఎం రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజల సంక్షేమం గాలికి వదిలేసారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసిఆర్ ను విమర్శించడానికి, దూషిండడమే పనిగా పెట్టుకున్నాడన్నారు కడియం శ్రీహరి. రేవంత్ రెడ్డి హుందాతనం మరిచి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం అయ్యారు. ఆయన భాష మారుతుంది అని ఆశించామని కడియం శ్రీహరి అన్నారు. కానీ కేసీఆర్ ను అసభ్య పద జాలంతో మాట్లాడుతున్నాడు రేవంత్ రెడ్డి అని ఆయన ధ్వజమెత్తారు. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, మాకు మైక్ ఇవ్వాలని అడిగాం కానీ ఇవ్వకుండా మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మమల్ని తిట్టించడానికే సభ నడిపిస్తున్నట్టు ఉన్నారని, దీనిపై అసెంబ్లీ మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు కడియం శ్రీహరి. మీడియా పాయింట్ లో మాట్లాడుదాం అంటే పోలీసులను పెట్టి అడ్డగించారని, కంచెలు తెలంగాణ లో లేవు అంటూ గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ అసెంబ్లీ ఇనుప కంచెలు వేసి అడ్డుకున్నారన్నారి కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్ ముందు కంచెలు బద్దలు కొట్టామని గొప్పలు చెప్పుకుంది కానీ.. అసెంబ్లీ లో ఎందుకు కంచెలు పెట్టారు..? అని ఆయన అన్నారు. అంతకు ముందు అసెంబ్లీలో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంతను కొండంత చేయొద్దని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హితవు పలికారు. ఓట్ ఆన్ బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయి. దానికి అనుబంధంగా ఎన్నో ప్రాజెక్ట్‌లు నిర్మించుకున్నాం. నీటి నిల్వ నిల్వ సామర్థ్యం పెరిగిందని పేర్కొన్నారు.

# వీసీలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

- తెలంగాణ యూనివర్సిటీల వీసీలకు దరఖాస్తుల వెల్లువ
- పది విశ్వవిద్యాలయాలకు 1,382 దరఖాస్తులు




హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నత విద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించింది. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వీసీ పోస్ట్ కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. అప్లికేషన్ తో పాటు అవసరమైన అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని పేర్కొంది.జనవర 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా , ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటికి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. %ఖ+జ% నామినీల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖ రాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ్ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. వైస్ చాన్సలర్లను నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేసి విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తోంది.

# బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఏలేటి



హైదరాబాద్,ఫిబ్రవరి14: ఎట్టకేలకు బీజేపీ శాసనసభా పక్ష నేతను ఆ పార్టీ ఎంపిక చేసింది. శాసనసభాపక్ష నేతగా ఏలేటి మహేశ్వరరెడ్డికి బాధ్యతలు అప్పగించింది. మహేశ్వరరెడ్డిని బీజేఎల్పీ నేతగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియమించారు. బీజేఎల్పీ ఉప నేతలుగా పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డికి అవకాశం కల్పించారు. బీజేపీ శాసనమండలి పక్ష నేతగా ఏవీఎన్ రెడ్డిని ఎంపిక చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే ఎవరిని శాసనసభా పక్ష నేతగా నియమిస్తారనే చర్చ చాలా రోజులుగా జరుగుతోంది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం పూర్తైన తర్వాత బీజేపీ పక్షనేతను ఎంపిక చేస్తారని భావించారు. కానీ బీజేపీ మాత్రం ఈ నిర్ణయాన్ని వాయిదా వేస్తూ వచ్చింది. బీజేపీ నుంచి గెలిచిన ఏడుగురు సభ్యుల్లో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సీనియర్. ఆయన 2014, 2018, 2023 ఎన్నికల్లో వరుసగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఆయననే బీజేఎల్పీ నేతను చేస్తారని ప్రచారం జరిగింది. 2023 ఎన్నికల ముందు వరకు రాజాసింగ్ ను కొంతకాలం పార్టీ సస్పెండ్ చేసింది. నిత్యం వివాదాల్లో ఉండే ఆయన ఆ తర్వాత ఏ పార్టీలోనూ చేరలేదు. బీజేపీ అధిష్టానం తనను తిరిగి పార్టీలోకి తీసుకుంటుందని వేచి చూశారు. రాజాసింగ్ భావించిన విధంగానే కాషాయ పెద్దలు ఆయనపై కరుణ చూపారు. ఆయనపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేశారు. ముచ్చట మూడోసారి విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. కానీ ఆయనకు బీజేఎల్పీ నేత బాధ్యతలు మాత్రం అప్పగించకపోవడాన్ని కారణమేంటనే చర్చ జరుగుతోంది. నిర్మల్ నుంచి గెలిచిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాజకీయాల్లో సీనియర్ నాయకుడు. చాలా కాలం కాంగ్రెస్ లో ఉన్న ఆయన .. అసెంబ్లీ ఎన్నికలకు కొంతకాలం ముందు కాషాయ కండువా కప్పుకున్నారు. బీజేపీ శాసనసభా పక్ష నేత ఎంపిక విషయంలో తొలి నుంచి ఆయన పేరు తెరపైకి వచ్చింది. సీనియర్ నేత ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించాలని బీజేపీ పెద్దలు భావించారు. కామారెడ్డి నుంచి గెలిచిన వెంకటరమణారెడ్డి పేరు కూడా బీజేఎల్పీ నేత ఎంపికలో పరిశీలనలోకి వచ్చింది. మాజీ సీఎం కేసీఆర్ పై గెలిచిన ఆయనకే శాసనసభ పక్ష నేత పదవి ఇవ్వాలనే చర్చ జరిగింది.

# రాజ్యసభకు రేణుక చౌదరి

- తెలంగాణ రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ప్రకటించింది. రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్‌కు ఏఐసీసీ అవకాశం ఇచ్చింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. దీంతో పెద్దల సభలోకి యువకుడు అనిల్ కుమార్ యాదవ్ అడుగుబెట్టనున్నారు. అయితే.. వివిధ రాష్ట్రాలలో ఫిబ్రవరి 27న జరగనున్న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను అధికారికంగా విడుదల చేసింది . సోనియా గాంధీ, డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, అభిషేక్ మను సింఘ్వి, చంద్రకాంత్ హండోర్, అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్, అశోక్ సింగ్, రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ వంటి కీలక వ్యక్తులతో సహా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నామినేషన్లను ధృవీకరించింది. రాజస్థాన్ నుండి సోనియా గాంధీ, బీహార్ నుండి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండోరే నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రముఖ రాజకీయ నాయకురాలు, ఆమె ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు పదే పదే ఎన్నికయ్యారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066